
మరిన్ని కథనాల కోసం యూట్యూబ్‌లో ప్రసారమవుతున్న మీ SREECHAKRA NewsTVని వీక్షించవచ్చు. ప్లీజ్, సబ్‌స్క్రైబ్, లైక్.

https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY

సంపుటి 11 | సంచిక 26 | కర్నూలు | మంగళవారం మార్చి 03 2026 | పేజీలు : 08 | వెల రూ. 5.00

Published from Kurnool... Circulated by Andhra Pradesh, Telangana & New delhi

విలేకరులు కావలెను



శ్రీచక్ర

ఆంధ్రప్రదేశ్-తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాల్లోని అన్ని జిల్లాలు, తాలుకా, మండలాల్లో శ్రీ చక్ర తెలుగు దినపత్రికలో SREECHAKRA NewsTV లో వార్తల సేకరణకు విలేకరులు కావలెను. జర్నలిస్టుగా రాణించాలనుకునేవారికి అవకాశం.. ఆసక్తి గల వారు ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు.

మీ..

డాక్టర్ హరినాథరెడ్డి, మేనేజింగ్ డైరెక్టర్

9848334101
8333000509

## మోదీ దుర్మార్గాలపై యుద్ధం చేయాలి

**బయటపడుతున్న మోడీ దుర్మార్గ చర్యలు**
**ఇరాన్ లాంటి దుస్థితి భారత్‌కు రాకూడదు**
**మోడీ తీరుతో ప్రమాదంలో దేశ పరిస్థితి**
**వికారాబాద్ కాంగ్రెస్ సమావేశంలో రాహుల్**
**శంషాబాద్‌లో రాహుల్‌కు స్వాగతం పలికిన రేవంత్**



వికారాబాద్,మార్చి2(శ్రీచక్ర) ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ దుర్మార్గాలన్నీ బయటపడు తున్నాయని కాంగ్రెస్ అగ్రనేత, రాహుల్ గాంధీ తెలిపారు. మోదీ తప్పులను ప్రజల్లోకి తీసుకెళ్లాలని రాహుల్ సూచించారు. అందుకు కార్యకర్తలు యుద్ధం చేయాలని పిలుపునిచ్చారు. వికారాబాద్‌లో పీఏసీ సభ్యులతో ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ భేటీ అయ్యారు. ఈ సమావేశంలో రాహుల్ పలు కీలక వ్యాఖ్యలు చేశారు. పార్టీ నిర్మాణం పై దృష్టి పెట్టాలని సూచించారు. దేశంలో నెలకొన్న పరిస్థితులపై సమావేశంలో మాట్లాడిన రాహుల్ గాంధీ.. యుద్దానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఇరాన్ లాంటి పరిస్థితులు దేశానికి రాకుండా ఉండాలన్నారు. మోదీ ప్రభుత్వ చర్యల వల్ల ఇండియాలో యుద్ధం వచ్చే పరిస్థితులు వస్తాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఇండో-అమెరికన్ ట్రేడ్ డీల్‌తో ప్రమాదం ఉందని చెప్పుకొచ్చారు. తెలంగాణలో పార్టీ.. ప్రభుత్వం కలిసి మంచిగా పనిచేస్తున్నాయని రాహుల్ పేర్కొన్నారు. సామాజిక అంశాలపై దృష్టి పెట్టాలని ఆయన అన్నారు. ఈ సందర్భంగా బీసీ రిజర్వేషన్ల పెంపు కోసం పార్లమెంట్‌లో ప్రైవేటు బిల్లు పెట్టాలని పార్టీ సీనియర్ నేత వీహెచ్ కోరగా.. అందుకు రాహుల్ సమ్మతి తెలిపారు. సమావేశంలో రెండు తెలుగు రాష్ట్రాల పీఏసీ సభ్యులు పాల్గొన్నారు. రాహుల్ గాంధీతో పాటు సీఎం రేవంత్ రెడ్డి, కేసీ వేణుగోపాల్, మీనాక్షి నటరాజన్, మహేష్ గౌడ్, వైఎస్ షర్మిల తదితరులు హాజరయ్యారు. సమావేశం అనంతరం రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి, కేసీ వేణుగోపాల్.. ఎస్ఏపీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజ్ నుంచి అనంతగిరి హరితా రిసార్ట్స్‌కు బయలుదేరారు. అక్కడ జరుగుతున్న డీసీసీ అధ్యక్షుల శిక్షణా తరగతుల ముగింపు కార్యక్రమంలో పాల్గొనన్నారు. వికారాబాద్ జిల్లా అనంతగిరి హిల్స్‌లో కాంగ్రెస్ రాజకీయ వ్యవహారాల కమిటీ పీఏసీ సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, కేసీ వేణుగోపాల్, కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్, తెలంగాణ, ఏపీ పీసీసీ చీఫ్‌లు మహేశ్‌కుమార్ గౌడ్, షర్మిలతో పాటు ముఖ్యనేతలు హాజరయ్యారు. క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతానికి ప్రణాళికబద్ధంగా తీసుకోవాల్సిన చర్యలు, పార్టీ కార్యక్రమాల నిర్వహణ తదితర అంశాలపై నేతలతో రాహుల్ చర్చించారు.

## తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం

**తెలంగాణ వారి కోసం కంట్రోల్ రూమ్ ఏర్పాటు**



న్యూఢిల్లీ,మార్చి2(శ్రీచక్ర) : మధ్యప్రాచ్యంలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. తెలంగాణ పౌరులకు సహాయం అందించేందుకు న్యూఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో 24 గంటల పాటు పనిచేసే కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేసింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ చర్య తీసుకున్నట్లు ప్రభుత్వం తెలిపింది. మధ్యప్రాచ్యం ప్రాంతంలో ఏర్పడుతున్న పరిస్థితులను తెలంగాణ ప్రభుత్వం సమగ్రంగా పర్యవేక్షిస్తోంది. తెలంగాణ భవన్‌లోని సీనియర్ అధికారులు.. భారత విదేశాంగ మంత్రిత్వ శాఖతో పాటు సంబంధిత భారత రాయబార కార్యాలయాలతో నిరంతరం సంప్రదింపులు జరుపుతూ పరిస్థితులను సమీక్షిస్తున్నారు. ఆయా దేశాల్లో నివసిస్తున్న, చిక్కుకున్న తెలంగాణ పౌరులు, వారి కుటుంబ సభ్యుల నుంచి వెల్లువెత్తుతున్న ఫిర్యాదుల దృష్ట్యా.. తెలంగాణ భవన్‌లో 24 గంటల పాటు పనిచేసే కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేసింది రాష్ట్ర ప్రభుత్వం. అవసరమైన సమన్వయం, సహాయం అందించేందుకు 24/7 కంట్రోల్ రూమ్ పనిచేస్తుంది. ప్రాంతాల్లో ఉన్న తెలంగాణ పౌరులు, తెలంగాణలో ఉన్న వారి కుటుంబ సభ్యులు ఏవైనా ఇబ్బందులు, ప్రయాణ అంతరాయాలు, అత్యవసర పరిస్థితులు ఎదురైతే ఈ కంట్రోల్ రూమ్‌ను సంప్రదించవచ్చు. మధ్యప్రాచ్యం పరిస్థితులను నిరంతరం పర్యవేక్షిస్తూ, కేంద్ర విదేశాంగ మంత్రిత్వ శాఖతో సమన్వయం చేసుకుంటూ అవసరమైన సహాయాన్ని అందించేందుకు సిద్ధంగా ఉందని తెలంగాణ ప్రభుత్వం స్పష్టం చేసింది.

## దుబాయ్‌లో చిక్కుకున్న మంత్రి తుమ్మల

**క్షేమంగానే ఉన్నట్లు సమాచారం అందచేత**

హైదరాబాద్,మార్చి2(శ్రీచక్ర) : ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య భీకర యుద్ధ జరుగుతోంది. పశ్చిమ ఆసియా దేశాల్లోనెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల దృష్ట్యా దుబాయితో పాటు గల్ఫ్ దేశాలు తమ గగన తలాన్ని మూసేశాయి. దీంతో తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు దుబాయ్‌లో చిక్కుకుపోయారు. గత ఐదు రోజుల క్రితం ఆయన దుబాయ్ వెళ్లారు. మంత్రి కుటుంబ సభ్యులలో ఒకరికి అకస్మాత్తుగా అనారోగ్యం కలగడంతో, మెరుగైన చికిత్స అందించడం కోసం ఆయన దుబాయ్ వెళ్లినట్లు సమాచారం. చికిత్స పూర్తయిన తర్వాత తిరిగి రావాలని భావిస్తున్న సమయంలో పశ్చిమ ఆసియాలో యుద్ధం తీవ్ర రూపం దాల్చింది. దీంతో ఆయన దుబాయ్‌లోనే ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇరాన్‌పై ఇజ్రాయెల్, అమెరికా సంయుక్త దాడులు నిర్వహిస్తున్న నేపథ్యంలో ఇరాన్, ఆదివారం అర్ధరాత్రి దుబాయ్



ఎయిర్ పోర్ట్ లోని టెర్మినల్ - 3 సమీపంలో క్షిపణి దాడులు జరినట్లు సమాచారం. భద్రతా కారణాలతో అక్కడ ప్రభుత్వం విమానా రాకపోకలు నిలిపివేశాయి. దీంతో మంత్రి తుమ్మల అక్కడే చిక్కుకుపోయారు. దుబాయ్ ఎయిర్‌పోర్ట్‌పై ఇరాన్ దాడుల నేపథ్యంలో అన్ని విమానాలను అక్కడ ప్రభుత్వం రద్దు చేయడంతో మంత్రి తుమ్మల దుబాయ్‌లోనే చిక్కుకుపోయారు. అయితే, తాను సురక్షితంగా ఉన్నానని, ఎయిర్ పోర్టు క్లియరెన్స్ ఇచ్చే వరకు ఇండియా తిరిగి రాలేని పరిస్థితి అని అన్నారు. ఎవరూ ఆందోళన చెందాల్సిన పనిలేదని తుమ్మల తెలిపారు.

## రాహుల్‌ను ప్రధాని చేయడమే మన కర్తవ్యం

**అందుకోసం కలసికట్టుగా పనిచేద్దాం**
**రాహుల్ ప్రధాని అయితేనే దేశానికి క్షేమం**
**డిసిసి అధ్యక్షులు శిక్షణ శిబిరం ముగింపులో సిఎం రేవంత్**



వికారాబాద్,మార్చి2(శ్రీచక్ర) :లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీని ప్రధాని చేయడమే లక్ష్యమని తెలుగు రాష్ట్రాల డీసీసీ అధ్యక్షులకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. దేశం కోసం రాహుల్ ప్రధాని కావాలని ఆయన ఆకాంక్షించారు. ఇందుకోసం మనమంతా కలసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. మోడీ వల్ల దేశానికి తీరని నష్టం జరుగుతోందన్నారు. రాషహుల్ ప్రధాని అయితేనే దేశానికి క్షేమమని అన్నారు. వికారాబాద్ వేదికగా తెలుగు రాష్ట్రాల డీసీసీ అధ్యక్షుల శిక్షణా ముగింపు సమావేశం సోమవారం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీతోపాటు సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రజా జీవితంలో తానెప్పుడూ పైరవీలు చేయలేదన్నారు. గతంలో ప్రజాసమస్యలపై గళం విప్పిన తనపై కేసులు నమోదు చేశారని గుర్తు చేసుకున్నారు. ఆదివారం సైతం తాను కోర్టుకు వెళ్లినట్లు చెప్పుకొచ్చారు. ఈ 19 ఏళ్లలో జడ్పీటీసీ నుంచి తాను సీఎం అయ్యానని గుర్తు చేసుకున్నారు. ఆ క్రమంలో పార్టీ పదవులు సైతం నిర్వహించానని చెప్పారు. ఎమ్మెల్యేగా తాను మంచి అనుభవం పొందానన్నారు. తనపై అనేక కేసులు పెట్టారని.. పరువు నష్టం దావాలు కూడా వేశారని పేర్కొన్నారు. దేశం కోసం, తమ కోసం రాహుల్ గాంధీ ప్రధాని కావాలని పేర్కొన్నారు. సోనియా గాంధీ పేరుతోనే తెలంగాణలో అధికారంలోకి వచ్చామని వివరించారు. ఐదేళ్లు చేసిన పోరాటాల వల్ల రాహుల్ గాంధీ ప్రధాన ప్రతిపక్ష నేత అయ్యారని వివరించారు. దేశం కోసం రాహుల్ గాంధీ ప్రధాని కావాలన్నారు. దేశంలో అనేక సమస్యలపై రాహుల్ గాంధీ పోరాటం చేశారని ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి గుర్తు చేసుకున్నారు. తెలంగాణ ఇచ్చిన నేతగా సోనియా పేరు చిరస్తాయిగా ఉంటుందని అన్నారు. త్యాగాలు చేసిన కుటుంబం వారిదని అన్నారు.

## అన్నారం బ్యారేజీ కూల్చివేతకు కుట్రలు

**ఎక్స్‌వేటర్లతో ఇసుక తవ్వకాలే నిదర్శనం**
**బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**

హైదరాబాద్,మార్చి2((శ్రీచక్ర) మేడిగడ్డ బ్యారేజీపై కుట్రలు చేసింది చాలదన్నట్టు, అన్నారం బ్యారేజీని కూల్చేందుకు కుతంత్రాలకు తెరతీశారా అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నించారు. నిబంధన లకు పాతరేసి ఏకంగా బ్యారేజీ కిందే భారీ ఎక్సవేటర్లతో ఇసుక తవ్వకాలు జరపడం దుర్మార్గమే కాదు.. అతిపెద్ద నేరమని అన్నారు. బ్యారేజీ సమీపంలో ఇసుక తవ్వకాలు చేపట్టకూడదన్న రూల్స్ ను బ్రేక్ చేసిన మాఫియాపై వెంటనే క్రిమినల్ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఏకంగా బ్యారేజీని బలహీనపరిచి బీఆర్ఎస్ పై బురదజల్లే పన్నాగాలపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులను కఠినంగా శిక్షించాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. తెలంగాణ వరప్రదాయిని కాళేశ్వరం ప్రాజెక్టును దెబ్బతీసేందుకు నాటి నుంచి నేటి వరకు కాంగ్రెస్ చేస్తున్న అరాచకపర్వాన్ని అన్నదాతలు క్షమించే ప్రసక్తే లేదని అన్నారు. నిబంధనలు తుంగలో తొక్కి అన్నారం బ్యారేజి పిల్లర్ల వద్ద ఇసుక తవ్వకాలు చేసి బ్యారేజీని రేవంత్ సర్కార్ ప్రమాదంలోకి నెడుతుందని తెలిపారు.

## ఇజ్రాయిల్ దాడులు ఉధృతం

**లెబనాన్‌పై దాడిలో హిజ్బుల్ చీఫ్ మృతి**
**సౌదీ వార్త 'అల్ హదత్' ధృవీకరణ**



లెబనాన్,మార్చి2 (శ్రీచక్ర) పశ్చిమాసియా దేశాల్లో యుద్ధ జ్వాలలు ఎగసిపడుతున్నాయి. లెబనాన్ లోని హెజ్‌బొల్లా స్థావరాలపై ఇజ్రాయెల్ దాడులు కొనసాగుతున్నాయి. ఇజ్రాయెల్ జరిపిన భీకరవైమానిక దాడుల్లో లెబనాన్ పార్లమెంట్‌లోని హెజ్‌బొల్లా బ్లాక్ అధిపతి మహ్మద్ రాడ్ మరణించారు. ఆయన మృతి చెందినట్లు సౌదీ అరేబియాకు చెందిన ప్రముఖ వార్త 'అల్ హదత్' పేర్కొంది. దక్షిణ లెబనాన్ ప్రాంతంలోని హెజ్‌బొల్లా స్థావరాలపై సోమవారం ఇజ్రాయెల్ రక్షణ దళంవైమానిక దాడులు జరిపింది. ఈ దాడుల్లో మహ్మద్ రాడ్ మృతి చెందారు. ఈ ఉగ్రసంస్థకు చెందిన మరికొందరు ఉన్నతాధికారులు కూడా తమ దాడుల్లో మృతి చెందారని ఐడీఎఫ్ తెలిపింది. అయితే వారి వివరాలు మాత్రం వెల్లడించలేదు. ఇజ్రాయెల్ దాడుల్లో ఇప్పటివరకు 31 మంది మృతిచెందగా.. 149 మంది గాయపడినట్లు లెబనాన్ ప్రకటించింది. హెజ్‌బొల్లా నేతలు లెబనాన్ రక్షణ కంటే ఇరాన్ కోసం ఎక్కువ పని చేశారని, వారి చర్యలకు భారీ మూల్యం చెల్లించుకోక తప్పదని ఐడీఎఫ్ అధికారి రఫీ హెచ్చరించారు. మొదట హెజ్‌బొల్లా తమపై రాకెట్ దాడులకు పాల్పడడం వల్లే ప్రతి దాడులు చేశామని ఆయన తెలిపారు. మరోసారి వారు ఇటువంటి చర్యలకు దిగకుండా అడ్డుకోవడమే లక్ష్యంగా.. లెబనాన్‌లోని ఉగ్రవాద మౌలిక సదుపాయాలు, కీలక నేతల కార్యాలయాలపై దాడులు చేపట్టావన్నారు. హెజ్‌బొల్లా రాజకీయ, సైనిక విభాగాల్లో కీలక పాత్ర పోషించే రాడ్ మృతి ఆ సంస్థకు కోలుకోలేని దెబ్బని అంతర్జాతీయ విశ్లేషకులు భావిస్తున్నారు. హెజ్‌బొల్లా ఆయుధాలను, కమాండ్ సెంటర్లను ధ్వంసం చేయడమే లక్ష్యంగా ఇజ్రాయెల్ ఈ 'ఆపరేషన్ రోరింగ్ లయన్'ను వేగవంతం చేసింది. మరిన్ని దాడులు చేయడానికి ముందు ఖాళీ చేయాల్సిందిగా అక్కడి ప్రజలకు సూచించినట్లు ఇజ్రాయెల్ అధికారులు తెలిపారు.

## ఇగోలు పక్కన పెట్టి పనిచేయండి

**ఒక్కొక్కరు మరో పదిమంది లీడర్లను తయారు చేయాలి**
**మార్ష్ ఆర్ట్స్ రూపంలో క్లాస్ చెప్పిన రాహుల్ గాంధీ**
**రాహుల్‌ను ప్రత్యేకంగా కలిసిని సీతక్క**



వికారాబాద్,మార్చి2( ఇగోల కంటే పార్టీ ముఖ్యమని స్పష్టం రాహుల్ గాంధీ స్పష్టం చేశారు. పార్టీ కోసం పని చేయాలని పిలుపునిచ్చారు. డీసీసీ అధ్యక్షులు.. మరో పదిమందిని తయారు చేయాలని, పని చేస్తున్న వారిని గుర్తించాలని రాహుల్ గాంధీ వెల్లడించారు. ఇండియా ఎదుర్కొం టున్న సమస్యలపై ఏఐసీసీ అగ్రనేత వివరించారు. డీసీసీ అధ్యక్షుల శిక్షణా తరగతులు విజయవంతంగా ముగిశాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల డీసీసీ అధ్యక్షుల శిక్షణా తరగతుల ముగింపు కార్యక్రమంలో ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా.. మార్షల్ ఆర్ట్స్ చేస్తూ డీసీసీ అధ్యక్షులకు క్లాస్ చెప్పారు రాహుల్. జియు జిట్సు అనే మార్షల్ ఆర్ట్‌లో మెళకువలను డీసీసీ అధ్యక్షులకు వివరించారు. మార్షల్ ఆర్ట్స్‌ను వ్యక్తిగత జీవితంలో అన్వయించుకోవాలని సూచించారు. పక్కన పెట్టి పని చేయాలని రాహుల్ సూచించారు. పాకిస్థాన్‌కు చైనా మద్దతు ఇస్తోందని.. ఇరాన్ వెనక చైనా, రష్యా ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌కు మోదీ పూర్తిగా సరెండర్ అయ్యారని.. ట్రంప్‌కు వ్యతిరేకంగా మోదీ పని చేయలేరని రాహుల్ గాంధీ వ్యాఖ్యానించారు.

# సంపాదకీయం

## ముగిసిన ఖమేనీ శకం

ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీ అమెరికా, ఇజ్రాయెల్ జరిపిన సంయుక్త వైమానిక దాడుల్లో మరణించినట్లు ఇరాన్ ప్రభుత్వ అధికారిక మీడియా ధృవీకరించింది. టెహ్రాన్‌లోని ఆయన నివాసం లక్ష్యంగా జరిగిన ఈ దాడిలో ఖమేనీతో పాటు ఆయన కుటుంబ సభ్యులు, కీలకమైన సైనిక నాయకులు కూడా ప్రాణాలు కోల్పోయారు. ఈ వార్త ధృవీకరణ కావడంతో ఇరాన్ ప్రభుత్వం దేశవ్యాప్తంగా 40 రోజుల సంతాప దినాలను ప్రకటించింది. దశాబ్దాల కాలం పాటు ఇరాన్ రాజకీయ, సైనిక వ్యవస్థను శాసించిన ఒక శకం దీనితో ముగిసింది. ఖమేనీ మరణంతో అమెరికా, ఇజ్రాయెల్ పంతం నెగ్గినట్లయింది. అయితే యుద్ధం ముగిసిపోతుందా అంటే చెప్పడం కష్టం. ఖమేనీ చనిపోయినా ఇరాన్ లొంగిపోయే అవకాశాలు కనిపించడం లేదు. ఇరాన్ రాజ్యాంగం ప్రకారం, నాయకత్వ బాధ్యతలను తాత్కాలికంగా ముగ్గురు సభ్యుల కౌన్సిల్ స్వీకరించింది. కానీ క్షేత్రస్థాయిలో పట్టున్న ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ ప్రతీకారేచ్ఛతో ఉంది. ఇప్పటికే అమెరికా స్థావరాలపై , ప్రాంతీయ మిత్రదేశాల లక్ష్యాలపై ఇరాన్ క్షిపణి దాడులను ముమ్మరం చేసింది. నాయకత్వ శూన్యతను పూడ్చుకునే క్రమంలో ఇరాన్ మరింత దూకుడుగా వ్యవహరించే అవకాశం ఉందని అంతర్జాతీయ మీడియా విశ్లేషిస్తోంది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఈ ఆపరేషన్‌ను ధ్యప్రాచ్యంలో శాంతి స్థాపనకు లభించిన గొప్ప అవకాశంగా అభివర్ణించారు. ఇరాన్ పాలనలో మార్పు రావాలని అమెరికా ఆశిస్తున్నారు. అంటే లొంగిపోవాలని ఆయన కోరుకుంటున్నారు. కానీ ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు తమ ఆపరేషన్ ఇంకా ముగియలేదని, ఇరాన్ అణు , క్షిపణి వ్యవస్థలే తదుపరి లక్ష్యాలని స్పష్టం చేశారు. ఈ పరిణామం వల్ల మధ్యప్రాచ్యం ఒక్కసారిగా అనిశ్చితిలోకి వెళ్లిపోయింది. దుబాయ్, బహ్రెయిన్ వంటి వాణిజ్య కేంద్రాలపై దాడులు పెరిగే ప్రమాదం ఉందన్న ఆందోళన వ్యక్తమవుతోంది. ప్రస్తుతం ఇరాన్ తన తదుపరి వారసుడిని ఎన్నుకునే ప్రక్రియలో ఉంది. ఖమేనీ కుమారుడు వారసుడు అయ్యే అవకాశాలు ఉన్నాయి. అయితే అమెరికా ప్రోద్భలంతో అధికార మార్పిడి సజావుగా సాగదని.. అంతర్గత తిరుగుబాట్లకు దారితీసే అవకాశం ఉందని ప్రచారం జరుగుతోంది. ఒకవేళ ఇరాన్ లోపల అంతర్యుద్ధం వంటి పరిస్థితులు తలెత్తితే, అది ప్రపంచ చమురు సరఫరాను , ఆర్థిక వ్యవస్థను కోలుకోలేని విధంగా దెబ్బతీస్తుంది. యుద్ధం ఆగిపోవడానికి బదులు, ఇది ఒక సుదీర్ఘమైన ప్రాంతీయ సంఘర్షణకు ఆరంభంగా మారుతుందేమోనన్న భయం గల్ఫ్ దేశాల్లో నెలకొంది. అందుకే ఖమేనీ అంతంతో అన్నీ అయిపోలేదు.. అసలు సమస్యలు ముందున్నాయని ప్రపంచదేశాల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. అమెరికా, ఇజ్రాయెల్ సంయుక్తంగా ఇరాన్‌పై క్షిపణులతో విజృంభించాయి. ఈ దాడుల్లో ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీని హతమార్చాయి. ఖమేనీ కూతురు, అల్లుడి కూడా ఈ దాడుల్లో మరణించినట్లు ఇరానీ మీడియా వర్గాలు వెల్లడించాయి. ఖమేనీ మరణంతో పాటు 40 రోజుల పాటు సంతాప దినాలు ప్రకటిస్తున్నట్లు ఇరాన్ ప్రభుత్వం ప్రకటించింది. శనివారం మధ్యాహ్నం నుంచి మొదలైన యుద్ధం నిర్విరామంగా కొనసాగుతోంది. ఖమేనీని హతమార్చుతామంటూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ గత కొంతకాలంగా ప్రకటిస్తూ వస్తోన్నారు. చివరికి ఇజ్రాయెల్‌తో కలిసి తన శపథాన్ని ట్రంప్ నెరవేర్చుకున్నారు. అయితే ఇరాన్–ఇజ్రాయెల్ మధ్య ఉద్రిక్తతలతో ప్రపంచ మార్కెట్లు కుదేలవుతున్నాయి. బంగారం, వెండి ధరలు మండిపోతున్నాయి. ఖమేనీ మరణంతో యద్దం మరింత ముదిరే అవకాశముంది. గల్ఫ్ దేశాలైన దుబాయ్, ఖాతార్, అబుదాబిపై ఇరాన్ ప్రతీకార దాడులకు పాల్పడుతోంది. గల్ఫ్ దేశాలపై కూడా యుద్ధ ప్రభావం పడటంతో ప్రపంచవ్యాప్తంగా ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఈ క్రమంలో బంగారం ధరలు సోమవారం రికార్డ్ దిశగా దూసుకెళ్లే అవకాశముందని మార్కెట్లు విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ఫిబ్రవరి 28న యుద్ధం ప్రారంభమైన కొద్ది సేపటికే ముందుగా క్రిప్టో కరెన్సీలపై దీని ప్రభావం పడింది. బిట్ కాయిన్ 5 శాతం పడిపోయి 64 వేల డాలర్ల మార్క్ కంటే దిగువకు పడిపోయింది. యుద్ధ ప్రభావంతో సోమవారం నుంచి మార్కెట్లు అస్థిరంగా ఉండవచ్చని విశ్లేషకులు చెబుతున్నారు. ఇక పసిడి ధరలు సరికొత్త రికార్డులు సృష్టించచొచ్చని చెబుతున్నారు. ఇక ఇరాన్–ఇజ్రాయెల్ మధ్య యుద్ధం, అమెరికా కూడా యుద్ధంతో పాల్గొనడంతో ముడి చమురు ధరలు పెరిగే అవకాశం కనిపిస్తోంది. యుద్ధ ప్రభావం వల్ల ఇరాన్‌లో చమురు సరఫరాకు అంతరాయం కలుగుతుంది. ఈ క్రమంలో ముడి చమురు ధర బ్యారెల్‌కు 80 డాలర్లు దాటి వెళ్లవచ్చని అంటున్నారు. ఇజ్రాయెల్– అమెరికా దాడులతో ప్రపంచ చమురు రవాణాకు కీలకమైన హోర్ముజ్ జలసంధి వద్ద ఉద్రిక్త వాతావరణ నెలకొంది. భారత్ తన క్రూడ్ ఆయిల్ దిగుమతుల్లో సగానికిపైగా పైగా ఈ జలసంధి నుంచే తీసుకువస్తోంది. దీంతో ఈ అంశం తీవ్ర ఆందోళనలు కలిగిస్తోంది.

## డా. కొప్పుల విజయ్ కుమార్ కు గ్లోబల్ ఐకాన్ అవార్డు ప్రధానం



తమిళనాడు, మార్చి 2 (శ్రీచక్ర): సోషియల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ నేషనల్ చైర్మన్, ప్రముఖ న్యాయవాది డా. కొప్పుల విజయ్ కుమార్ కి శనివారం తమిళనాడులోని హోసూర్ లో " అమెరికన్ విజ్డమ్ పీస్ యూనివర్సిటీ వారు ఎంతో గొప్ప అరుదైన " గ్లోబల్ ఐకాన్ అవార్డు " ను ఆసియాన్ కల్చర్ ఇంటర్నేషనల్ యూనివర్సిటీ ప్రతినిధులు, తమిళనాడు మాజీ ఎమ్మెల్యే డా. కె. ఎ. మనోకరణ్, ఆసియా ఇంటర్నేషనల్ కల్చర్ అకాడమి ప్రతినిధి డా. కృష్ణమూర్తి, అమెరికన్ విజ్డమ్ పీస్ యూనివర్సిటీ ప్రతినిధి డా. ఎ. శ్రీధర్, కర్ణాటక డిఫెన్స్ సీనియర్ సైన్టిస్టు డా. కె. ఎస్. సుబ్రహ్మణ్యం, కర్ణాటక ప్రముఖ సీనియర్ న్యాయవాది ఆర్. బి. పటిల్ చేతుల మీదుగా ప్రధానం చేశారు. ఈ సందర్భంగా డా. కొప్పుల విజయ్ కుమార్ మాట్లాడుతూ సామాజిక సేవా మరియు ఉచిత న్యాయ సహాయం, సలహాలు ఇస్తూన్నామన్నారు. నిరాశ్రాయులకు, నిరాధారణకు గురైన వారికి తమ వంతు సహాయం చేస్తున్నామని పేర్కొన్నారు. గత కొన్ని సంవత్సరాలనుండి ప్రజలకు సేవలు అందిస్తున్నామన్నారు. సామాజిక సేవలో ముందుండి ఎస్. జె. డబ్ల్యూ. హెచ్. ఆర్. సి ద్వారా ప్రజలకు ఉపయోగపడే ఎన్నో మానవ హక్కులపై అవగాహన సదస్సులు ఏర్పాటు చేశామన్నారు. మాధక ద్రవ్యాల నిర్మూలన కోసం, నేటి యువత మత్తు పదార్థలకు దూరంగా ఉండి, వారి విలువైన జీవితాన్ని, తల్లిదండ్రుల కలల్ని నిజం చేసే విధంగా, సమాజం, దేశం గర్వించదగ్గ ఉత్తమ పౌరులుగా ఎదగాలని ఉన్నత అధికారులతో కలిసి తాము పలు అవగాహన సదస్సులు నిర్వహించడం జరిగిందన్నారు. తనకు ఈరోజు ఇంతటి గొప్ప అవార్డు రావడం పట్ల తనపై మరిత భాద్యత పెరిగిందన్నారు.. అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి నా సేవలు అందిస్తానని, తనకు ఇంతటి గొప్ప అవార్డు రావడానికి సహకరించిన యూనివర్సిటీ పెద్దలకు, మిత్రులకు కృతజ్ఞతలు తెలిపారు..

## అంగన్వాడీ వర్కర్లకు అండగా కూటమి ప్రభుత్వం



ఎమ్మిగనూరు, మార్చి, 2 (శ్రీ చక్ర): పట్టణంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌లో ఎమ్మెల్యే డాక్టర్ బీ.వీ.జయ నాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ అంగన్వాడీ కార్యకర్తలు, హెల్పర్లు మరియు చిరు ఉద్యోగుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉంటుందని భరోసా కల్పించారు. గతంలో ఎన్నడూ లేని విధంగా చరిత్రలోనే తొలిసారిగా అంగన్వాడీ వేతనాలను రెండు సార్లు పెంచిన ఘనత టిడిపి ప్రభుత్వాన్నిదని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తోనే సాధ్యమవుతుందని తెలిపారు. ఎన్నికల సమయంలో అంగన్వాడీలకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేయడానికి కూటమి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని పేర్కొన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే అంగన్వాడీ కేంద్రాల మౌలిక సదుపాయాలు అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సాధించిందన్నారు. ప్రభుత్వం, రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీ కేంద్రాల్లో తాగునీటి సౌకర్యాలు మరియు మరుగుదొడ్ల నిర్వహణ కోసం రూ. 86.68 లక్షలు విడుదల చేసి, ప్రతి కేంద్రానికి ప్రత్యేకంగా నిధులు కేటాయించిందన్నారు. ప్రతి నెల 1వ తేదీనే వేతనాలు అందేలా చర్యలు తీసుకొని జీతాల ఆలస్యానికి శాశ్వత పరిష్కారం చూపిందన్నారు. రాష్ట్రంలోని 58 వేల అంగన్వాడీ వర్కర్లు మరియు సూపర్వైజర్లకు రూ. 75 కోట్ల వ్యయంతో 5ఉ స్మార్ట్‌ఫోన్లు అందజేసి, టీవీలు, ఆర్ఓ వాటర్ ప్లాంట్లు, ఇండక్షన్ స్టవ్‌లు వంటి సదుపాయాలు కల్పించిందన్నారు. అలాగే అంగన్వాడీ టీచర్లు, ఆయాలకు వేసవికాలంలో 15 రోజుల సెలవులు మంజూరు చేసినట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వ పాలనలో అంగన్వాడీ కేంద్రాల హాజరు శాతం 70% నుండి 96%కు పెరగడం ప్రభుత్వ పనితీరుకు నిదర్శనమన్నారు. అంగన్వాడీల గ్రాట్యుటీ చెల్లింపుల కోసం 2025 రాష్ట్ర బడ్జెట్‌లో రూ. 20 కోట్లు కేటాయించడం ద్వారా ప్రభుత్వం అంగన్వాడీల పట్ల తన నిబద్ధతను చాటుకుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లు, మండల కమిటీ సభ్యులు, నాయకులు మరియు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేదలకు అండగా సీఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ,




ఎమ్మిగనూరు,మార్చి, 2 (శ్రీచక్ర ): పట్టణంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌లో ఎమ్మెల్యే బీ.వీ. జయ నాగేశ్వర్ రెడ్డి ముఖ్యమంత్రి సహాయనిధి( ఏపీ సి ఎం ఆర్ ఎఫ్ ) చెక్కులను నియోజకవర్గ లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మూడు మండలాలు మరియు పట్టణానికి చెందిన మొత్తం 34 మంది లబ్ధిదారులకు గాను రూ. 16,71,356 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. గత 20 నెలల కాలంలో ఎమ్మిగనూరు నియోజకవర్గంలో ఇప్పటివరకు 235 మంది లబ్ధిదారులకు గాను రూ. 1.86 కోట్ల ఆర్థిక సహాయం అందించామన్నారు. అలాగే ప్రమాదాల్లో దురదృష్టవశాత్తు మరణించిన తెలుగుదేశం పార్టీ కార్యకర్తల కుటుంబాలకు పార్టీ సభ్యత్వ బీమా క్లెయిమ్‌లను కూడా ఎమ్మెల్యే డాక్టర్ బీవీ.జయనాగేశ్వర్ రెడ్డి పంపిణీ చేశారు. నామినీ బ్యాంకు ఖాతాలకు నేరుగా రూ. 5 లక్షల చొప్పున జమ అయ్యే విధంగా మొత్తం 7 క్లెయిమ్‌లు, 35లక్షలు రూపాయలు నియోజకవర్గానికి మంజూరైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ బీవీ.జయనాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ పేద మరియు మధ్యతరగతి కుటుంబాలు అనారోగ్య సమయంలో భారీ వైద్య ఖర్చులను భరించలేని పరిస్థితుల్లో సీఎం రిలీఫ్ ఫండ్ గొప్ప ఆర్థిక భరోసాగా మరియు అండగా నిలుస్తోందన్నారు. ప్రజల ఆరోగ్యం మరియు సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం వేగంగా స్పందిస్తూ అవసరమైన సహాయాన్ని అందిస్తామన్నారు. తెలుగుదేశం పార్టీ తన కార్యకర్తలను కుటుంబ సభ్యులుగా భావిస్తూ, వారి సంక్షేమానికి ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందని తెలిపారు. పార్టీ సభ్యత్వ బీమా ద్వారా కార్యకర్తల కుటుంబాలకు ఆర్థికభద్రతకల్పించడం పార్టీనిబద్ధతకునిదర్శనమన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కుర్ని కార్పొరేషన్ చైర్మన్, ఏఎంసీ చైర్మన్, మండల మరియు పట్టణ కమిటీ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## ఉమాంగ్ ఆయుర్వేద అధినేత డా. వాగ్మోర్ సోపాన్ కు వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్ లో చోటు హోసూర్,



మార్చి 2 (శ్రీచక్ర): ఉమాంగ్ ఆయుర్వేద ఫౌండర్, మరియు సోషియల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ తెలంగాణా రాష్ట్ర డ్రగ్స్ కంట్రోల్ సెల్ చైర్మన్ డా. వాగ్మోర్ సోపాన్ కి శనివారం తమిళనాడులోని హోసూర్ లో " అమెరికన్ విజ్డమ్ పీస్ యూనివర్సిటీ వారు ఎంతో గొప్ప అరుదైన వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్ ను ఆసియాన్ కల్చర్ ఇంటర్నేషనల్ యూనివర్సిటీ ప్రతినిధులు మరియు తమిళనాడు మాజీ ఎమ్మెల్యే డా. కె. ఎ. మనోకరణ్, ఆసియా ఇంటర్నేషనల్ కల్చర్ అకాడమి ప్రతినిధి డా. కృష్ణమూర్తి, అమెరికన్ విజ్డమ్ పీస్ యూనివర్సిటీ ప్రతినిధి డా. ఎ. శ్రీధర్, కర్ణాటక డిఫెన్స్ సీనియర్ సైన్టిస్టు డా. కె. ఎస్. సుబ్రహ్మణ్యం, కర్ణాటక ప్రముఖ సీనియర్ న్యాయవాది ఆర్. బి. పటిల్ గారి చేతుల మీదుగా ప్రధానం చేశారు. ఈ సందర్భంగా డా. సోపాన్ మాట్లాడుతూ ఆయుర్వేదంలో గత కొన్ని సంవత్సరాలనుండి ప్రజలకు సేవలు అందిస్తున్నామన్నారు. సామాజిక సేవలో ముందుండి ఎస్. జె. డబ్ల్యూ. హెచ్. ఆర్. సి ద్వారా కూడా ప్రజలకు ఎన్నో అవగాహన సదస్సులు ఏర్పాటు చేశామన్నారు. మాధక ద్రవ్యాల నిర్మూలన కోసం, నేటి యువత మత్తు పదార్థలకు దూరంగా ఉండి, వారి విలువైన జీవితాన్ని, తల్లిదండ్రుల కలల్ని నిజం చేసే విధంగా సమాజం, దేశం గర్వించదగ్గ ఉత్తమ పౌరులుగా ఎదగాలని ఉన్నత అధికారులతో కలిసి పలు అవగాహన సదస్సులు నిర్వహించడం జరిగిందన్నారు. తనకు ఈరోజు ఇంతటి గొప్ప వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్‌రావడంపట్ల మరిత భాద్యత పెరిగిందన్నారు.. అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి నా సేవలు అందిస్తానని, తనకు ఇంతటిగొప్పఅవార్డురావడానికి సహకరించిన యూనివర్సిటీ పెద్దలకు, మిత్రులకు కృతజ్ఞతలు తెలిపారు..

## ప్రతి ఒక్క విద్యార్థుల్లో సృజనాత్మకత పెంపొందాలి



ఎమ్మిగనూరు,మార్చి ,2 (శ్రీ చక్ర):–ప్రతి ఒక్క విద్యార్థుల్లో సృజనాత్మకత పెంపొందాలని వైష్ణవి కళాశాలల చైర్మన్ జీడి.లింగప్ప పేర్కొన్నారు. సోమవారం పట్టణంలోని వైష్ణవి డిగ్రీ కళాశాలలో ఎమ్మిగనూరు బాలోత్సవం కమిటీ వారు విద్యార్థులకు వ్యాసరచన, వక్తత్వ, డ్రాయింగ్ పోటీలను నిర్వహించారు. పట్టణంలోని ప్రభుత్వ ,ప్రవేటు పాఠశాలలో చదివే విద్యార్థుల ప్రతిభా పాటవాలను వెలికితీసే ప్రయత్నంగా మొదటి సారి ఎమ్మిగనూరు బాలోత్సవం కమిటీ వారును వైష్ణవి డిగ్రీ కళాశాల ప్రాంగణంలో మొదటి బాలోత్సవం కార్యక్రమంను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో చిత్ర లేఖనం, కథ చెప్పడం, వక్తృత్వ పోటీలలో దాదాపు 30 పాఠశాలల నుండి 200 మంది విద్యార్థులు పాల్గొన్నారు. అంతేకాక విద్యార్థులు తమలోని కళలను కూడా ప్రదర్శించడం జరిగిందనిబాలోత్సవం నిర్వాహకులు ఎ.రవి కుమార్ ,ప్రసాద్, వై. రామాంజనేయులు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజు ,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## కర్నూలు పశ్చిమ ప్రాంతంలో వలసలు తగ్గాలంటే ఆదోనిని జిల్లాగా ప్రకటించాలి




ఎమ్మిగనూరు,మార్చి ,2 (శ్రీ చక్ర):–కర్నూలు పశ్చిమ ప్రాంతమైన ఆదోని, ఆలూరు, పత్తికొండ, ఎమ్మిగనూరు, మంత్రాలయం నియోజకవర్గాలు అభివృద్ధి కావాలంటే వలసల నివారణను పూర్తిగా తగ్గించాలంటే రైతుల ఆత్మహత్యలు,నాణ్యమైన వైద్యం అందక అంబులెన్స్ లో మరణాలు తగ్గాలంటే, విద్యార్థులు ఉన్నతమైన విద్య కోసం సుదూర ప్రాంతాలకు వెళ్లి చదవడానికి ఆర్థిక వనరులు లేక మధ్యలోనే చదువులు ఆగిపోకుండా ఉండాలంటే, కార్మికులు వలసలు వెళ్లి ప్రమాదకరమైన పనుల్లో ఆర్థిక వనరులను సమకూర్చుకోవడంలో వెళ్లి సరైన భద్రత సౌకర్యాలు లేక మరణాలు తగ్గాలంటే, ఎత్తిపోతల నీటి ప్రాజెక్టులు నిర్మాణము కాక రైతులు పొలాలు బీడు పొలాలుగా కాకుండా పంటల దిగుబడి పెంచుకోవడానికి నీటి సౌకర్యాల కోసం ప్రాజెక్టులు నిర్మాణం కావాలంటే,ఆదోని జిల్లాతోనే సాధ్యమవుతుందన్నారు. కాబట్టి ఎటువంటి అభివృద్ధి నిధులు, అభివృద్ధి పథకాలు కోరుకోవడం లేదు కేవలం ఆదోని జిల్లాతోనే వారి అభివృద్ధి వారికి సమకూరుతుందని ప్రజలందరూ కోరుతున్నటువంటి చిరకాల ఆశ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదోని జిల్లా కేంద్రంగా ఉన్నటువంటి ఈ ప్రాంతానికి నలభై కిలోమీటర్ల దూరంలో కలగట్ల గ్రామంలో ఆదోని జిల్లా సాధన ఉద్యమ నాయకులు ఆ సభలో మెమరండం ద్వారా వారి యొక్క ఆవేదనను వ్యక్తపరచడానికి వెళ్తే వారితో చెప్పినటువంటి మాట ఏమిటంటే ప్రజలు కోరుతున్నటువంటి మాట నిజం ప్రతి ఒక్క గుండె చప్పుడు ఆదోని జిల్లా కావాలని కోరుకున్నది మీరు ఎంత తొందరగా వీలైతే అంత తొందరగా ఆదోని జిల్లా ప్రకటిస్తే మీ యొక్క పార్టీ ఉనికి ఈ ప్రాంతంలో చిరకాలం ఉంటుందని ఆదోని జిల్లా జాయింట్ యాక్షన్ కమిటీ సభ్యులుగా మేము 107వ రోజు రిలే నిరాహార దీక్ష సందర్భంగా మీకు తెలియజేస్తున్నాం. ఆదోనిని జిల్లాగా ప్రకటించాలని 107వ రోజు రిలే నిరాహారదీక్షకు మద్దతుగా దిబ్బనకల్లు ఉసేనప్ప,భూదెప్ప,కుమార్, వైయస్సార్ నగర్,గోవిందు,వెంకటేష్ దీక్షలో కూర్చున్నారు. ఆదోని జిల్లా ప్రకటించేంతవరకు ఆదోని జిల్లా జేఏసీగా ఈరోజు 107వ రిలే నిరాహార దీక్షను నడుపుతున్నటువంటి నాయకులు వైపి.నాగరాజు, పగడాల కోదండ,టి.వీరేష్, సుజ్ఞానమ్మ, చంద్ర బోస్, బండారి హనుమంతు, గుమ్మల బాలస్వామి, మలిగే రామలింగయ్య, గంగపుత్ర ప్రకాష్, జగదీష్, దాసరి నరేష్, వీరభద్ర స్వామి, రంగన్న తదితరులు పాల్గొని ఆదోని జిల్లా సాధన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఏఐటీయూసీ 21వ జిల్లా మహాసభల కరపత్రాలు విడుదల




కర్నూలు, మార్చి 2 (శ్రీచక్ర): మార్చి 28 29 తేదీలలో ఆలూరులో జరుగు 21వ ఏఐటీయూసీ జిల్లా మహాసభల కరపత్రాలను నేడు కర్నూల్లోని ఏపీసీ జిల్లా కార్యాలయంలో విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్. మునెప్ప నగర అధ్యక్షులు జి. చంద్రశేఖర్, నగర కార్యదర్శి బి. వెంకటేష్, నగర సహాయ కార్యదర్శి పి రామకృష్ణారెడ్డి నగర వర్కింగ్ ప్రెసిడెంట్ ఆర్. కృష్ణారెడ్డి, నగర ఉప ప్రధాన కార్యదర్శి టి. రామాంజనేయులు, ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి రమిజా బి ఏఐటీయూసీ సీనియర్ నాయకులు ఎన్. మనోహర్ మాణిక్యం భవన నిర్మాణ కార్మిక సంఘం కార్యదర్శి డి.నల్లన్న పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్. మునెప్ప మాట్లాడుతూ ఏఐటియుసి 1920 అక్టోబర్ 31న బొంబాయి నగరంలో ఆనాటి స్వతంత్ర సమరయోధులు లాలా లజపతిరాయ్,బిఫిన్ చంద్ర పాల్, ఎస్ ఏ డాంగే, జవహర్లాల్ నెహ్రూ స్థాపించిన మొట్టమొదటి భారత దేశ జాతీయ కార్మిక సంఘం ఏ ఐ టి యు సి అని వారు తెలిపారు. భారతదేశానికి స్వతంత్రం రావాలని, శ్రమ దోపిడీ లేని సమ సమాజం రావాలని కార్మిక రాజ్యం రావాల నే లక్ష్యాలతో బ్రిటిష్ సామ్రాజ్యవాద వలస పాలన వ్యతిరేకంగా అనేక పోరాటాలు, త్యాగాలు కార్మికులకు శ్రమకు తగ్గ వేతనం ఇవ్వాలని వారానికి ఒక రోజు విశ్రాంతి దినం ఉండాలని ఎనిమిది గంటల పని విధానం అమలు చేయాలని,బ్రిటిష్ వారి కాలంలోనే అనేక పరిశ్రమంలోని కార్మికుల పక్షాన అనేక ధర్నాలు సమ్మెలు నిర్వహించినటువంటి గొప్ప చరిత్ర కలిగిన సంఘం ఏ ఐ టి యు సి అని వారు కొనియాడారు. స్వతంత్ర అనంతరం దేశంలోని సంఘటిత, అసంఘటితరంగా కార్మికులకు సంఘాలు ఏర్పాటు చేసి యూనియన్ ఏర్పాటు చేసుకునే హక్కును,కార్మిక జీతాలు పెంచుకునే బీరసారాల చట్టాన్ని,కార్మిక వివాదాల చట్టాన్ని, పిఎఫ్,ఈఎస్ఐ, పెన్షన్ లాంటి 44 కార్మిక చట్టాల్ని దాంట్లో అగ్రగామి కార్మిక సంఘం ఏ ఐ టి యు సి అని వారు తెలిపారు. నేడు కేంద్రంలో ఉన్నటువంటి బిజెపి ప్రభుత్వం రాష్ట్రంలో ఉన్నటువంటి తెలుగుదేశం జనసేన కూటమి ప్రభుత్వం అనుసరిస్తున్నటువంటి కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా నిరంతరం కార్మికుల పక్షాన పోరాటాలు చేస్తూ బిజెపి ప్రభుత్వం తీసుకు వచ్చినటువంటి నాలుగు లేబర్ కోళ్లను రద్దు చేయాలని 44 కార్మిక చట్టాలు అమలు చేయాలని కాంట్రాక్టు విధానాన్ని రద్దుచేసి కాంట్రాక్ట్ కార్మికులను రెగ్యులర్ చేయాలని కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలు చెల్లించాలని అసంఘటిత రంగంలో ఉన్నటువంటి ఆటో, హ మాలి, భవన నిర్మాణ,చేనేత వ్యవసాయ కార్మిక కార్మికులకు సంక్షేమ భద్రతా చట్టం తీసుకురావాలని ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో పనిచేస్తున్నటువంటి ఆశ, అంగనవాడి, మధ్యాహ్న భోజనం, స్కూలు లాంటి కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించి, విబిజి రాంజీ గ్రామీణ ఉపాధి పథకాన్ని రద్దు చేయాలని, ప్రభుత్వ ఉద్యోగులకు ఓల్డ్ పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని,పెండింగ్లో ఉన్నటువంటి డి ఏ అరియర్స్ చెల్లించాలని, 12వ పి.ఆర్.సిని అమలు చేయాలని కార్మిక పక్షాన దేశవ్యాప్తంగా ఇతర కార్మిక సంఘాలను కూడగట్టి 26 దేశవ్యాప్త సార్వత్రిక సమ్మేళన నిర్వహించినటువంటి మహా ఉద్యమ చరిత్ర కలిగిన కార్మిక సంఘం ఏ ఐ టి యు సి అని వారు తెలిపారు. ఇంతటి గొప్ప చరిత్ర కలిగినటువంటి కర్నూలు జిల్లా 21వ మహాసభలు 28 వ తేదీన ఆలూరులో వేలాది మందితో ప్రదర్శన బహిరంగ సభ నిర్వహించబడుతుందని 29వ తేదీన 200 మంది కార్మిక సంఘాల నాయకులతో ప్రతి జిల్లా సభ జరుగుతుందని ఈ మహాసభలకు ముఖ్య అతిథులుగా భారత కమ్యూనిస్టు పార్టీ ( సిపిఐ )జాతీయ కార్యదర్శి కే రామకృష్ణ గారు, ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు ఆర్ రవీంద్రనాథ్ గారు, పి వెంకటసుబ్బయ్య గారు హాజరవుతున్నారని,ఈ మహాసభలు విజయవంతం చేయడానికి కర్నూలు జిల్లాలోని ఏఐటీయూసీ సంఘాల నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, కార్మికులు, ఉద్యోగులు , పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు.

## కర్నూలులో ఘనంగా శ్రీ ఆది జగద్గురు రేణుకాచార్య జయంతి ఉత్సవాలు



కర్నూలు, మార్చి 2 (శ్రీచక్ర): కర్నూలు నగరంలోని జడ్పీ కాంపౌండ్ నందు వెలసిన శ్రీ ఓంకారేశ్వర స్వామి దేవాలయం భక్తి పారవశ్యంతో పులకించిపోయింది. జంగమహేశ్వర సంక్షేమ సంఘం కర్నూలు ఆధ్వర్యంలో శ్రీ ఆది జగద్గురు రేణుకాచార్య జయంతి వేడుకలను అత్యంత వైభవంగా ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమం జంగమహేశ్వర సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్. మల్లేశ్వరి, కార్యదర్శి జే. చంద్రశేఖరయ్య, మరియు ఎం. సిద్దేశ్వర్ గారి సారథ్యంలో శాస్త్రోక్తంగా జరిగింది. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించి, రేణుకాచార్యుల వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా పూజా కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఈ ఆధ్యాత్మిక మహోత్సవంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జంగమ మహేశ్వర సంక్షేమ సంఘం అధ్యక్షులు జె.పి. మల్లికార్జున, కార్యాధ్యక్షులు యు.ఎం. రుద్రయ్య, గౌరవ అధ్యక్షులు కె.వి. నాగేశ్వరయ్య, గౌరవ సలహాదారులు ఎన్. గంగాధర శాస్త్రి పాల్గొన్నారు. అలాగే ఉపకోషాధికారి ఆర్. శివ కుమార్, మాంగల్య మ్యారేజ్ బ్యూరో నిర్వాహకులు మఠం శివ కుమార్, జిల్లా సంఘం ఉపాధ్యక్షులు జె. మల్లికార్జున (ఆయా), రిటైర్డ్ పోలీస్ అధికారి ఎం. సిద్ధ రామయ్య తదితర ప్రముఖులు పాల్గొని రేణుకాచార్యుల వారి విశిష్టతను, వారు సమాజానికి అందించిన సందేశాన్ని కొనియాడారు. కార్యక్రమ అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు మరియు అల్పాహార వితరణ జరిగింది. పెద్ద సంఖ్యలో పాల్గొన్న భక్తులతో ఆలయ ప్రాంగణం శివనామస్మరణతో మారుమోగింది.

## శ్రీనగర్ నందు డ్రైనేజీ కాలువ నిర్మించాలని నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ కు పిర్యాదు




కర్నూలు, మార్చి 2 (శ్రీచక్ర): నగరపాలక సేవలు ప్రజలకు సులభంగా అందేలా అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని కమిషనర్ పి.విశ్వనాథ్ అన్నారు. సోమవారం స్థానిక ఎస్బిఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. వివిధ కాలనీలకు సంబంధించి 19 ఫిర్యాదులను స్వీకరించిన కమిషనర్, సమస్యల పరిష్కారానికి సత్వరమే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, మేనేజర్ చిన్నరాముడు, ఎస్ఈ రమణమూర్తి, ప్రజారోగ్య అధికారి డాక్టర్ నాగ ప్రసాద్ బాబు, కార్యదర్శి నాగరాజు, ఎంఈ మనోహర్ రెడ్డి, మెప్మా పిడి సుధాకర్, తదితరులు పాల్గొన్నారు. సుంకేసుల రోడ్డులోని వసంత రెసిడెన్సీ వద్ద ఖాళీ స్థలాల్లో పిచ్చి మొక్కలను తొలగించాలని, స్థానికులు ముంతాజ్ బేగం, మాధవిలత ఫిర్యాదు చేశారు.శ్రీనగర్ నందు డ్రైనేజీ కాలువ నిర్మించాలని స్థానికులు రయోషా జబిన్, రాధికా, తదితరులు పాల్గొన్నారు. మహావీర్ నగర్ డ్రైనేజీ కాలువ పొడిగించాలని స్థానికులు శేషిరెడ్డి, శంకరయ్య విన్నవించారు. బృందావన్ నగర్లో డ్రైనేజీ సమస్య పరిష్కారించాలని స్థానికులు యు.వెంకటేశ్వర్లు కోరారు. సుద్దవాగు నందు పూడిక వ్యర్థాలను తొలగించాలని స్థానికులు స్థానికులు శేఖర్, రేణుక, సోమయ్య, తదితరులు కోరారు.

## వయోజన విద్యకు ఉల్లాస్‌తో ఊతం నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్

కర్నూలు, మార్చి 2 (శ్రీచక్ర): వయోజన విద్యకు ఉల్లాస్‌తో ఊతం లభిస్తోందని, సమాజంలో సంపూర్ణ అక్షరాస్యత సాధనమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ అన్నారు. స్థానిక ఎస్‌బిఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో ఉల్లాస్ పోస్టర్లను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నూతన విద్యావిధానం?2020లో భాగంగా 'ఉల్లాస్' (సమాజంలో ప్రతి ఒక్కరికీ జీవితాంత విద్యాభ్యాస అవగాహన) పేరుతో నవభారత సాక్షరత కార్యక్రమాన్ని ప్రారంభించిందన్నారు. గతంలో అమలులో ఉన్న సాక్షర భారత్ కార్యక్రమాన్ని కొనసాగిస్తూ ఉల్లాస్ అక్షర?ఆంధ్ర పేరుతో రాష్ట్రంలో అమలు చేస్తున్నట్లు తెలిపారు. 15 ఏళ్లకు పైబడిన వయోజనుల్లో, ముఖ్యంగా మహిళల్లో ఉన్న నిరక్షరాస్యులను గుర్తించి వారికి అక్షరజ్ఞానం కల్పించడం, మధ్యలో చదువు మానేసిన విద్యార్థులను తిరిగి ఓపెన్ పది, ఇంటర్ తరగతుల్లో చేర్పించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని వివరించారు. ఈ ప్రక్రియను సులభతరం చేయడానికి ప్రత్యేక యాప్‌ను ప్రభుత్వం రూపొందించినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో మెప్మా పీడీ సుధాకర్, ఎస్‌ఈ రమణమూర్తి, ఎమ్‌ఈ మనోహర్ రెడ్డి, డిసిపి వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.



# ప్రధానోపాధ్యాయురాలు తన కుమారుడికి ఉద్యోగం ఇప్పిస్తానని మోసం చేసింది

**చనిపోయిన తన భర్త ఆస్తి ఇవ్వడం లేదు**
**జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ కు బాధితుల పిర్యాదు**



కర్నూలు, మార్చి 2 (శ్రీచక్ర): కర్నూల్ కొత్తపేటలోని కర్నూల్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ ప్రక్కన ఉన్న ఎస్పీ క్యాంపు కార్యాలయంలో కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం కు వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాది దారులతో జిల్లా ఎస్పీ గారు మాట్లాడి వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కర్నూలు, బుధవార పేట ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నా కుమారునికి హైదరాబాదులో ఉద్యోగం ఇప్పిస్తామని చెప్పి రూ. 4 లక్షలు తీసుకొని మోసం చేసిందని నంద్యాల , పాములపాడు మండలం, జూటూరు గ్రామానికి చెందిన ఉ మాదేవి ఫిర్యాదు చేశారు. కుదువ పెట్టిన బంగారాన్ని డబ్బులు ఇచ్చి వెనక్కి తీసుకుంటానంటే ఆ వ్యక్తి ఇవ్వడం లేదని కర్నూలు, ఎన్ ఆర్ పేటకు చెందిన రామక్రిష్ణ ఫిర్యాదు చేశారు. భర్త చనిపోయాడు, కాని అత్త ఆస్తి ఇవ్వడం లేదని న్యాయం చేయాలని కర్నూలు , కప్పల్ నగర్ కు చెందిన శాంతకుమారి ఫిర్యాదు చేశారు. ఎమ్ బి ఎ చదివిన నా కుమారుడు శశాంక్ కు నంద్యాలకు చెందిన చందన్ రూ. 1 లక్ష తీసుకొని బెంగుళూరు లేదా హైదరాబాద్ లలో మార్కెటింగ్ జాబ్ ఇప్పిస్తానని మోసం చేశాడని ఆదోని కి చెందిన జయంతి ఫిర్యాదు చేశారు. కొందరు వ్యక్తులు కలిసి ఒక ఇంటి పై రూ. 40 లక్షల లోన్ తీసుకున్న తర్వాత ఒక కంతు మాత్రమే చెల్లించి , 8 నెలల నుండి కంతులు చెల్లించడం లేదని కర్నూలు, తాండ్రపాడు గ్రామానికి చెందిన ఎస్ ఆర్ జి హౌసింగ్ ఫైనాన్స్ బ్రాంచ్ మేనేజర్ రామంజనేయులు ఫిర్యాదు చేశారు. నా భార్య, 6 గురు కుమారులు కలిసి నాకు అన్నం పెట్టడం లేదు. ఇంట్లో నుండి బయటకు గెంటి వేశారని జీవనాధారం లేదని సి. బెళగల్ మండలం, కోండాపురం గ్రామానికి చెందిన తెలుగు చిన్న తిమ్మప్ప ఫిర్యాదు చేశారు. నా కుమారుడు అభిలాష్ కి ఆర్ అండ్ బి డిపార్ట్మెంట్ లో ఉద్యోగం ఇప్పిస్తామని ఒక వ్యక్తి రూ. 1 లక్ష 30 వేలు తీసుకొని మోసం చేశాడని కర్నూలు, గార్గేయపురం కు చెందిన జార్జ్ ఫిర్యాదు చేశారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటి పై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఈ సంధర్భంగా కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ హామీ ఇచ్చారు. ఈ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో కర్నూలు డిఎస్పీ శ్రీ జె. బాబు ప్రసాద్, సిఐలు రామక్రిష్ణ , శ్రీనివాస నాయక్, రమేష్ , మస్తాన్ వలిలు పాల్గొన్నారు.

# బాల్య వివాహాల నిర్మూలనపై ప్రత్యేక దృష్టి


**బాల్య వివాహ విముక్త రథాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి,**
**మహిళా శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్ వేణుగోపాల్ రెడ్డి:జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి**




కర్నూలు, మార్చి02(శ్రీచక్ర): బాల్య వివాహాల నిర్మూలనపై ప్రత్యేక దృష్టి సారించడం జరిగిందని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్ కార్యాలయ ఆవరణంలో బాల్య వివాహ ముక్త భారత్ – 100 రోజుల ప్రచార కార్యక్రమంలో భాగంగా బాల్య వివాహ విముక్త రథాన్ని మహిళా శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్ వేణుగోపాల్ రెడ్డి తో కలిసి జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈసందర్భంగాకలెక్టర్‌మాట్లాడుతూబాల్య వివాహాలను పూర్తిగా అరికట్టాలనే లక్ష్యంతో ప్రభుత్వం "బాల్య వివాహ ముక్త భారత్"పేరుతో100రోజుల ప్రత్యేక ప్రచార కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. ఇందులో భాగంగా జిల్లాలో బాల్యవివాహాల నిర్మూలన పై పూర్తి స్థాయిలో అవగాహన పెంపొందించేందుకు బాల్య వివాహ విముక్త రథంను ప్రారంభించడం జరిగిందన్నారు. 100 రోజుల క్యాంపెయిన్‌లో భాగంగా, నేటి నుండి 8వతేదివరకు ఈ రథం జిల్లాలోని అన్ని గ్రామాలు, మండలాల్లో తిరుగుతూ బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తుందన్నారు. ఆడపిల్లలకు చిన్న వయసులో పెళ్లిళ్లు చేసి వారి జీవితాలను చిన్నాభిన్నం చేయవద్దని, చదువు చెప్పించి వారిని ప్రయోజకులను చేయాలని కలెక్టర్ కోరారు. ఐసిడిఎస్ డైరెక్టర్ వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూబాల్య వివాహ విముక్త రథం గ్రామాల్లో, మండలాల్లో తిరుగుతూ బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాల పై ప్రజలకు అవగాహన కల్పించి వారిలో చైతన్యం నింపుతుందన్నారు.కేవలం మాటల ద్వారానే కాకుండా,ప్రజలకుసులభంగా అర్థమయ్యేలా జానపద నృత్యాలు, డ్రామాలు, స్కిట్స్,కళాజాతా కార్యక్రమాల ద్వారా బాల్య వివాహాల వల్ల కలిగే నష్టాలను ప్రజలకు వివరించి, సమాజంలో మార్పు తీసుకురావడమే ప్రధాన ఉద్దేశ్యం అన్నారు. బాల్య వివాహాలు చేయడం చట్టరీత్యా నేరమని, దీనికి సహకరించిన వారిపై కఠిన చర్యలు తప్పవని డైరెక్టర్ హెచ్చరించారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ పిడి విజయ, సిడిపివోలు తదితరులు పాల్గొన్నారు.

## కర్నూలు జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీని కలిసి పిర్యాదు వైయస్సార్సీపి నంద్యాల జిల్లా అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రామభూపాల్ రెడ్డి

కర్నూలు, మార్చి 2 (శ్రీచక్ర): కల్లూరు మండలం బస్తిపాడు గ్రామంలో యదేచ్ఛగా అక్రమంగా మట్టి తవ్వకాలు, ఇష్టానుసారంగా తవ్వకాలు చేస్తుంటే అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని.. ఇప్పటికైనా అధికారులు నిర్లక్ష్యం వైఖరిని వదులుకొని అక్రమ తవ్వకాలను నిలిపి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ని కోరారు... అలాగే కర్నూలు నగరంలోని గుత్తి పెట్రోల్ బంక్ నుండి జాతీయ రహదారి సర్వీస్ రోడ్లను రింగ్ రోడ్డు వరకు మరమ్మత్తులు, సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయాలని ప్రజా పరిష్కార వేదిక కార్యక్రమంలో కర్నూలు జిల్లా కలెక్టర్ని వైఎస్ఆర్సీపీ నాయకులతో కలిసి వీటిపై తగు చర్యలు తీసుకోవాలని అర్జీని అందజేశారు.అనంతరం ప్రజా పరిష్కార వేదిక కార్యక్రమంలో కర్నూలు జిల్లా ఎస్పీని కలిసి ఇసుక తరలింపులో కూటమి ప్రభుత్వం నాయకులు పోలీసులు, వైసీపీ కార్యకర్తల ట్రాక్టర్ల పట్ల వివక్షత నిర్వహిస్తూ, ట్రాక్టర్లను అడ్డుకుంటున్నారని, ఇసుక తీసుకెళ్తున్న ట్రాక్టర్ల వారి పట్ల వివక్షత చూపుతున్నారని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కర్నూలు జిల్లా ఎస్పీని కలిసి వైఎస్ఆర్సిపి నంద్యాల జిల్లా అధ్యక్షులు,పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రామభూపాల్ రెడ్డి అర్జీని అందజేశారు. ఈ కార్యక్రమంలో కల్లూరు అర్బన్ 28 వ వార్డు కార్పొరేటర్ నారాయణరెడ్డి, బస్తిపాడు రమణారెడ్డి, పందిపాడు శివ శంకర్ రెడ్డి, శకునాల పుల్లారెడ్డి, చెట్ల మల్లాపురం మధుగారు మరియు గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు...




## హోం గార్డ్సుకు వెల్ఫేర్ ఫండ్ చెక్కులు అందజేసిన ... హోంగార్డు కమాండెంట్ యం. మహేష్ కుమార్

కర్నూలు, మార్చి 02 (శ్రీచక్ర): కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు హోం గార్డ్స్ సెంట్రల్ వెల్ఫేర్ ఫండ్ నుండి మంజూరైన చెక్కులను జిల్లా పోలీసు కార్యాలయంలోని హోంగార్డు కమాండెంట్ కార్యాలయంలో సదరన్ రీజియన్ హోంగార్డు కమాండెంట్ యం. మహేష్ కుమార్ హోంగార్డులకు సోమవారం అందజేశారు. హోం గార్డ్స్ సెంట్రల్ వెల్ఫేర్ ఫండ్ నుండి మంజూరైన మొత్తం రూ. 60 వేల విలువైన చెక్కులను ఏడు మంది హోం గార్డ్స్ లకు అందజేశారు. మొత్తం 7 మందిలో ఇద్దరికి మ్యారెజ్ గ్రాంట్ క్రింద ఒక్కొక్కరికి రూ. 5 వేలు .5 మందికి మెడికల్ గ్రాంట్ క్రింద ఒక్కొక్కరికి రూ. 10 వేలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో హోంగార్డు డీఎస్పీ ప్రసాద్, జూనియర్ అసిస్టెంట్ శ్రీమతి కె. మాధవి రాణి, పోలీసు సిబ్బంది మరియు హోం గార్డ్స్ పాల్గొన్నారు.



## ప్రత్యేక పుష్ప అలంకరణలో శ్రీ ప్రహ్లాద రాయలు -స్వర్ణ అలంకరణలో మూల బృందావనం





మంత్రాలయం, మార్చి 2,(శ్రీచక్ర) : ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి మఠంలో శ్రీ రాఘవేంద్ర స్వామి పూర్వ అవతారమైన శ్రీ ప్రహ్లాద రాయలకు ప్రత్యేక పూలతో అలంకరించారు. సోమవారం పీఠాధిపతి శ్రీ సుబుదేంద్ర తీర్థులు ఆధ్వర్యంలో శ్రీ రాఘవేంద్ర స్వామి మూల బృందావనికి విశేష పూజలు నిర్వహించి స్వర్ణ కవచ అలంకరణలో భక్తులకు దర్శనం కల్పించారు. . పల్లకి సేవలో భాగంగా స్వర్ణ పల్లకిలో మృత్తిక బృందావనాన్ని ఉంచి మఠం ప్రాకారంలో ఊరేగించారు. సాయంత్రం ఉత్సవ మూర్తి శ్రీ ప్రహ్లాద రాయలను కొయ్య, వెండి, బంగారు రథోత్సవాలపై ఉంచి మఠం ప్రాకారంలో అశేష భక్తుల నడుమ ఘనంగా ఊరేగించారు. భక్తులు ముందుగా గ్రామ దేవత శ్రీ మంచాలమ్మను దర్శించుకుని, శ్రీ రాఘవేంద్ర స్వామి మూల బృందావనాన్ని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన భక్తులు రథోత్సవాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మఠం అధికారులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వరదయ్యపాలెం-తడ రహదారి గుంతలు పూడ్చి వెంటనే మరమ్మత్తులు చేపట్టాలి

### .ప్రజా ప్రయోజనార్థం ప్రజా వేదిక లో ఫిర్యాదు




వరదయ్యపాలెం మార్చ్ 2(శ్రీ చక్ర)వరదయ్యపాలెం నుండి తడకు వెళ్లే ప్రధాన రహదారి పూర్తిగా గుంతలతో దెబ్బతిన్న నేపథ్యంలో, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రతిరోజూ ఉద్యోగులు, విద్యార్థులు, రైతులు, వ్యాపారులు ఈ మార్గాన్ని వినియోగిస్తున్నప్పటికీ, రహదారి దుస్థితి కారణంగా ప్రయాణం ప్రమాదకరంగా మారింది.వర్షాకాలంలో నీరు నిల్వ ఉండటం వల్ల గుంతలు మరింత లోతుగా మారి వాహనదారులకు ప్రమాద సూచకంగా మారుతున్నాయి. ఈ సమస్యను ప్రజా ప్రయోజనార్థం పరిగణనలోకి తీసుకొని డివిఎంసి మెంబర్ గుత్తి త్యాగరాజు ప్రజల తరఫున పి జి ఆర్ యస్ లో జిల్లా రెవిన్యూ అధికారి నరసింహులు గారి ద్వారా తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్ దృష్టికతీసుకెళ్లారు. సంబంధిత అధికారులను తక్షణ చర్యలు చేపట్టాలని కోరారు.రహదారి మరమ్మత్తులు వెంటనే చేపట్టి గుంతలను పూడ్చి, సురక్షిత ప్రయాణానికి అనుకూల వాతావరణం కల్పించాలని ప్రజలు కోరుతున్నారు. ప్రజల ప్రాణ భద్రత దృష్ట్యా అధికారులు వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

### మాటలతో కడుపు నింపిన సీఎం , ప్రజలు కోరుతోంది నిధులు, అభివృద్ధి ఎక్కడవైసీపీ నేత సయ్యద్ గౌస్ మోహిద్దీన్,

మార్కాపురం మార్చి 2 (శ్రీచక్ర)మార్కాపురం పట్టణ పర్యటనకు వచ్చిన ముఖ్యమంత్రి జిల్లా నిధులు మంజూరు చేసి అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చూపుతారని ప్రజలు ఆశిస్తే అందుకు విరుద్ధంగా మాటలు చెప్పిన జనం కడుపు నింపే ప్రయత్నం సీఎం చంద్రబాబు చేశారని వైసీపీ మైనార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి సయ్యద్ గౌస్ మోహిద్దీన్ విమర్శించారు. ప్రజలు కోరుతోంది మాటలతో కడుపు నింపడం కాదు తమ జిల్లాకు నిజమైన అభివృద్ధి అని ఆయన గుర్తుచేశారు. చంద్రబాబు నాయుడు పాలనలో కాలమంతా అబద్ధపు ప్రచారాలతో, అబద్ధపు మాటలతోనే కాలం వెళ్ళబుచ్చుతున్నారని అయన విమర్శించారు. వెలుగొండ ప్రాజెక్టు మొదలుపెట్టి 30 సంత్సరాల కాలంలో పూర్తిఅయింది తెలపడం వారి పాలన కాలంలో ఎంత వరకు వెలుగొండ ప్రాజెక్టు పనులను పూర్తిచేశారని ఏద్దేవా చేశారు. అబద్ధపు మాటలతో కొంత కాలం మభ్యపెట్టగలరు గానీ అను నిత్యం మోసం చేయలేరు అన్న వాస్తవాన్ని సీఎం చంద్రబాబు గ్రహిస్తే బాగుంటుందని ఆయన సూచించారు. చంద్రబాబు మాటలు ఎవరికి కావాలి తమకు ఉపాధి కల్పించే కార్యక్రమాలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారని ఆయన వెల్లడించారు. చంద్రబాబు మాటల సీఎం అన్నది మరోసారి రుజువైందని, అందుకే చేతల సీఎంగా పేరుగాంచిన వైయస్ జగన్ మళ్లీ ముఖ్యమంత్రి కావాలని రాష్ట్ర ప్రజలు కోరుకొంటు న్నారని ఆయన వెల్లడించారు. ప్రజలకు కూడా ధైర్యంగా ఉండాలని వచ్చేది మళ్లీ వైసీపీ ప్రభుత్వమేనని, మీకు మేలు చేసే ది చేతల సీఎం జగనేనని పేర్కొ న్నారు.



## అన్నదాతలకు రాజముద్రతో పట్టాదారులకు పాసుపుస్తకాలు పంపిణీ ఎమ్మెల్యే ఆదిమూలం చేతుల మీదుగా






వరదయ్యపాలెం మార్చ్ 2(శ్రీ చక్ర)కెవిబి పురం ఎంపిడిఓ కార్యాలయం లో అట్టహాసంగా కార్యక్రమం107 మంది రైతులకు కొత్త పాసుపుస్తకాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యేగతంలో లాగా వ్యక్తుల ఫోటోలతో కాకుండా ప్రభుత్వ రాజముద్రతో కూటమి ప్రభుత్వం రైతులకు పట్టాదారు పాసు పుస్తకాలను పంపిణీ చేస్తుందని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం స్పష్టం చేశారు. ఇందులో భాగంగా సోమవారం ఉదయం కేవీబి పురం మండలం ఆరె పంచాయితీకి చెందిన 107 మంది అన్నదాతలకు కొత్త పట్టాదారు పాసుపుస్తకాలను ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం చేతులమీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన రైతుల సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆరెపంచాయతీలోని సూర్యనారాయణపురం కు సంబంధించి 70 మందికి, బక్కపోతుల కుంట గ్రామానికి చెందిన 37 మంది రైతులకు కొత్త పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ చేస్తున్నామన్నారు. ప్రస్తుతం పంపిణీ చేస్తున్న కొత్త పట్టాదారు పాసుపుస్తకాల లో ఎటువంటి వ్యక్తుల ఫోటోలు, పార్టీల రంగులు ఉండవని, ప్రభుత్వ రాజముద్ర మాత్రమే పుస్తకంపై ముద్రించి ఉంటుందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. సర్వహక్కులు కలిగిన రైతు పట్టాదారు పాసుపుస్తకం లో ఇతర వ్యక్తుల ఫోటోలు ఎందుకని ఎమ్మెల్యే ఈ సందర్భంగా ప్రశ్నించారు.అదేవిధంగా రైతులకు అన్నదాత సుఖీభవ పథకం, సబ్సిడీకి వ్యవసాయ పనిముట్లు, విత్తనాలు అందిస్తూ కూటమి ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని ఎమ్మెల్యే వివరించారు. పంట కొనుగోలు పథకం ద్వారా రైతులు పండించిన పంటలను ప్రభుత్వం గిట్టుబాటు ధరలకు కొంటూ అన్నదాతలు నష్టపోకుండా చూస్తుందన్నారు. ఈ,కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, కూటమి పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## రెస్టారెంట్ తొలగించాలంటూ స్థానికులు నిరసన



మార్కాపురం మార్చి 2 (శ్రీచక్ర)మార్కాపురం మున్సిపాలిటీ పరిధిలోని కూరగాయల మార్కెట్ వద్ద 30 అడుగుల లోపు రామాలయం, మరోవైపు జిల్లా పరిషత్ బాలికల, బాలుర ఉన్నత పాఠశాల, రెడ్డి మహిళా కళాశాలలు ఉన్నాయి. ఈ షాపు మీద విద్యార్థినులు విద్యార్థులు పాఠశాలలకు వెళుతుంటారు. అయితే ఇక్కడ డి ఎస్ ఆర్ బార్ అండ్ రెస్టారెంట్ ఏర్పాటు చేశారు ఈ రెస్టారెంట్ కు ఆనుకొని కూరగాయలు. పండ్లుఅమ్ముకుంటూ జీవనం సాగిస్తున్నారుఈ బార్ షాప్ ను ఇక్కడ నుంచి తొలగించి తమకు న్యాయం చేయాలని షాపు ఎదుట అక్కడ మహిళలు నిరసన వ్యక్తం చేశారు. అనంతరం సదర సమస్యను జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులు దృష్టికి తీసుకువెళ్లారు ఆయన ఎక్సైజ్ అధికారులు పిలిపించి షాపును పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

## నైపర్ లో ఇంక్యూబేషన్ సెంటర్ కు గాను పురస్కారం

### ప్రధానం అవార్డును అందుకున్న ఆ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ ఏలూరి. ఎస్సార్సీ లాబొరేటరీస్ కు ప్రతిష్టాత్మక అవార్డు.

మార్కాపురం మార్చి 2 ( శ్రీ చక్ర)మార్కాపురం హైదరాబాద్‌లోని నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్, హైదరాబాద్ లో ఏర్పాటు చేసిన 'ఆవిష్కరన్' ? బయో నెస్ట్ ఇంక్యుబేషన్ సెంటర్ ఐదేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా వార్షికోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఫార్మా రంగంలో స్టార్ట్ అప్‌లను ప్రోత్సహిస్తూ ఇంక్యుబేషన్ సెంటర్ ఏర్పాటు చేసిన ప్రముఖ ఔషధ సంస్థ ఎస్సార్సీ లాబొరేటరీస్ కు ఈ సందర్భంగా ప్రత్యేక అవార్డు ప్రదానం చేశారు. ఆవిష్కరన్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ వి. సాయి కిషోర్ చేతుల మీదుగా అవార్డును ఎస్సార్సీ ల్యాబొరేటరీస్ సంస్థ ఎండీ, బల్క్ డ్రగ్ మ్యానుఫ్యాక్చరర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా జాయింట్ సెక్రటరీ డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి అందుకున్నారు. అవార్డు స్వీకరిం చిన అనంతరం డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి మాట్లాడుతూ ఈ ప్రతిష్టాత్మకమైన అవార్డును అందుకోవడం తమ సంస్థకు గర్వకారణమని తెలిపారు. యువ శాస్త్రవేత్తలు మరియు స్టార్ట్ అప్ సంస్థలు పరిశోధన, ఆవిష్కరణల దిశగా ముందుకు సాగేందుకు ఔఐఖఇఖీ వంటి సంస్థలు దృఢమైన వేదికగా నిలుస్తున్నాయని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో భారత ఫార్మా రంగం గణనీయమైన అభివృద్ధి సాధిస్తోందని, భవిష్యత్తులో మరింత ప్రగతి సాధించే అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం ఆత్మనిర్భర్ భారత్, స్టార్ట్ అప్ ఇండియా, మేక్ ఇన్ ఇండియా వంటి కార్యక్రమాల ద్వారా ఔషధ రంగానికి ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందని ఆయన అభిప్రాయపడ్డారు. దేశవ్యాప్తంగా నైపర్ సంస్థలను బలోపేతం చేయడం ద్వారా ఫార్మాస్యూటికల్ విద్య, పరిశోధన రంగాలను అంతర్జాతీయ




ప్రమాణాలకు తీసుకెళ్తున్నారని తెలిపారు. హైదరాబాద్‌లోని ఈ ఆవిష్కరన్ మరియు బయో నెస్ట్ కేంద్రం ద్వారా పలు స్టార్ట్ అప్‌లు అభివృద్ధి చెందుతూ ఉపాధి అవకాశాలు సృష్టిస్తున్నాయని పేర్కొన్నారు. భారత్ ఇప్పటికే ప్రపంచానికి ఔషధాలను అందించే ప్రధాన దేశంగా నిలిచిందని, నైపర్ వంటి జాతీయ స్థాయి సంస్థల బలోపేతంతో ఫార్మా రంగం మరింత బలపడుతుందని నిపుణులుఅభిప్రాయపడుతున్నారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు, పరిశోధకులు, విద్యార్థులు మరియు ఫార్మా రంగ ప్రతినిధులు పాల్గొన్నారు.

## బ్యాంక్ క్లర్క్‌లుగా ఎంపికైన ముగ్గురు 'రేస్' (రేస్) ఇన్స్టిట్యూట్ విద్యార్థులు



P.TAHOOR
IBPS CLERK
(PUNJAB NATIONAL BANK)
ROLL NO: 11430054121



Y.HEPSIBA
IBPS CLERK
(PUNJAB & SIND BANK)
ROLL NO: 1143013189



K.VENKATESH
IBPS CLERK
(CENTRAL BANK OF INDIA)
ROLL NO: 3263000787

మార్కాపురం మార్చి 2 (శ్రీ చక్ర)మార్కాపురం ఇన్స్టిట్యూట్ ఆఫ్ బ్యాంకింగ్ పర్సనల్ సెలక్షన్ ఐ బి పి ఎస్. నేడు ప్రకటించిన ఫలితాలలో మార్కాపురం పట్టణంలోని రామానుజన్ అకాడమీ ఆఫ్ కాంపిటీటివ్ ఎగ్జామ్స్ రైస్ కోచింగ్ సెంటర్ నందు శిక్షణ తీసుకున్న ముగ్గురు విద్యార్థులు వివిధ బ్యాంకులలో క్లర్క్ లుగా ఎంపికై నట్లు 'రేస్' సంస్థ గౌరవ సలహాదారులు సయ్యద్ అబ్దుల్ ఖాదర్ జిలాని, సంస్థ డైరెక్టర్ బత్తుల లక్ష్మీనారాయణ లు తెలిపారు. 'రేస్' సంస్థలో' శిక్షణ పొందిన పఠాన్. తాహూర్ (Roll No: 1143013189) పంజాబ్ నేషనల్ బ్యాంక్; యలకపాటి హెప్సిబా (Roll No: 1143013189) పంజాబ్ అండ్ సింధ్ బ్యాంకు, కురవటి వెంకటేష్ (Roll No: 1143013189) సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లలో కస్టమర్ సర్వీస్ అసోసియేట్స్ (CSA) లుగా ఎంపికైనట్లు 'రేస్' ఇన్స్టిట్యూట్ నిర్వాహకులు తెలిపారు . ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమములో ఉద్యోగాలు పొందిన అభ్యర్థులను ఇన్స్టిట్యూట్ మేనేజ్మెంట్ అభినందించారు. 'రేస్' ఇన్స్టిట్యూట్ లో అత్యుత్తమ శిక్షణ, పరీక్షల నిర్వహణ, పరీక్షా పేపర్ల వివరణ, విశ్లేషణ తరగతులు క్రమం తప్పకుండ నిర్వహించడం వల్ల తాము ఉద్యోగం సాధించినట్లు విజేతలు తెలిపారు. ఈ కార్యక్రమములో 'రేస్' సంస్థ అధ్యాపకులు నాగేశ్వరరావు, సుబ్బయ్య, నర్సయ్య, కృపాచారి, సత్యనారాయణ, వెంకట్, ప్రదీప్, శ్రీనివాస్ మరియు ఇతర అధ్యాపకులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొనారు

## కిక్‌బాక్సింగ్‌లో మెరిసిన విద్యార్థి విష్ణువర్ధన్. మంత్రి సుభాష్ అభినందనలు,

రామచంద్రపురం, మార్చి 2( శ్రీచక్ర)న్యూఢిల్లీలో గత నెల ఫిబ్రవరి 4 నుంచి 8 వరకు నిర్వహించిన 5 వ ఓపెన్ ఇంటర్నేషనల్ కిక్‌బాక్సింగ్ ఛాంపియన్షిప్ -2026 పోటీల్లో ద్రాక్షారామానికి చెందిన ఏడవ తరగతి విద్యార్థి కే. విష్ణువర్ధన్ అద్భుత ప్రతిభ కనబరిచి ఒక గోల్డ్ మెడల్, ఒక బ్రాంజ్ మెడల్ సాధించాడు. తాను సాధించిన పతకాలతో సోమవారం రామచంద్రపురంలో రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్‌ను మర్యాదపూర్వకంగా కలిశాడు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ విష్ణువర్ధన్‌ను అభినందిస్తూ రూ.5 వేలు నగదు ప్రోత్సాహకాన్ని అందజేశారు. భవిష్యత్తులో మరింతగా రాణించి రామచంద్రపురం నియోజకవర్గానికి జాతీయ-అంతర్జాతీయ స్థాయిలో కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలని మంత్రి ఆశీర్వదించారు. చిన్న వయసులోనే అంతర్జాతీయ వేదికపై విజయం సాధించడం నియోజకవర్గానికి గర్వకారణమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వాసంశెట్టి సత్యం, జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, పట్టణ టిడిపి మాజీ అధ్యక్షులు కడియాల రాఘవన్ లు పాల్గొని విష్ణువర్ధన్, విష్ణువర్ధన్ కోచ్ బాలకృష్ణ ను ప్రత్యేకంగా అభినందించారు. పలువురు కూటమి పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## కందుల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన టిడిపి నేతలు..



మార్కాపురం మార్చి2 (శ్రీ చక్ర)మార్కాపురం జిల్లా కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్కార్యాలయంనందు,కందులకొనుగోలుకేంద్రాన్ని వ్యవసాయ అధికారులతో కలిసి టిడిపి నియోజకవర్గ పోల్ మేనేజ్మెంట్ క్లస్టర్ ఇంచార్జ్ కందుల రామిరెడ్డి , మార్కెట్ యార్డ్ చైర్మన్ మాలపాటి వెంకటరెడ్డి, ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం ఖంఊా చైర్ పర్సన్ జవాజి రామాంజనేయులు రెడ్డి.వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారనీ. లో అలసత్వం వద్దు సబ్ కలెక్టర్ శ్రీనివాసులు

మార్కాపురం మార్చి 2 ( శ్రీ చక్ర)మార్కాపురం.. ప్రజా సమస్యల పరిష్కారంలో అలసత్వం చూపొద్ద జేసీ శ్రీనివాసులు.ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు అలసత్వం చూపద్దని జాయింట్ కలెక్టర్ పి శ్రీనివాసులు అన్నారు. సోమవారం స్థానిక కలెక్టరేట్లో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఆయన ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి అధికారులకు తగిన సూచనలు చేశారు. సమస్యలపై వచ్చే ప్రజలను పదేపదే కార్యాలయం చుట్టూ తిప్పుకోవద్దని తెలిపారు. వీలైనంత త్వరగా వాటిని పరిష్కరించి తగిన న్యాయం చేయాలన్నారు. ముఖ్యంగా మార్కాపురం జిల్లాలో రెవెన్యూ సమస్యలు ఎక్కువగా ఉన్నాయని వాటిపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ఈ సందర్భంగా కొంతమంది జిల్లా అధికారులు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి గైర్హాజరవడంపై ఫోన్లో మండిపడ్డారు. మరోసారి నిర్లక్ష్యం వహిస్తే సస్పెండ్ చేస్తామని వారిని హెచ్చరించారు. ఇప్పటినుంచి జిల్లా అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటన చేయాలని తెలిపారు. ప్రతి మంగళ, గురు, శనివారాల్లో గ్రామాలు, పట్టణాల్లోని హాస్పిటల్స్, ప్రభుత్వ మొదలగు వాటిని తనిఖీ చేసి వాస్తవ పరిస్థితులను తెలుసుకోవాలని సూచించారు. అదేవిధంగా ప్రభుత్వ పథకాల తీరు తెన్నులను ఎప్పటికప్పుడు పరిశీలించాలని వారిని ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో మొత్తం వివిధ సమస్యలపై 83 అర్జీలు వచ్చినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గనుల శాఖ ఏజీ పోలిరెడ్డి, ఏపీ మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్ట్ డైరెక్టర్ జెన్నెమ్మ, ఆర్ డబ్ల్యూ ఎస్ ఈఈ సురేష్ బాబు, మార్కాపురం ఆర్డీవో ప్రభాకర్, ఐసీడీఎస్ జిల్లా ఇన్చార్జి పద్మావతి తదితరులు పాల్గొన్నారు. ( జిల్లా పౌర సంబంధాల అధికారి మార్కాపురం వారిచే జారీ చేయడమైనది

## అనారోగ్య బాధితులకు అండగా సిఎం సహాయ నిధి. రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి సుభాష్ 34 మందికి రూ 30.86 లక్షలు పంపిణీ.



రామచంద్రపురం, మార్చి 2 (శ్రీచక్ర)రామచంద్రపురం నియోజకవర్గంలో పలు అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న 34 మంది లబ్ధిదారులకు రూ.30.86 లక్షల ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కులను రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, ఆయన తండ్రి సత్యం, జనసేన ఇన్‌చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి వాసంశెట్టి సుభాష్ మాట్లాడుతూ నియోజకవర్గంలో ఎవరికి ఏ కష్టం వచ్చినా ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తోందని తెలిపారు. పేద ప్రజల సంక్షేమం, ముఖ్యంగా ఆరోగ్య పరిరక్షణ విషయంలో సీఎం సహాయనిధి కష్టకాలంలో ఆదుకునే ఆపన్నహస్తమని పేర్కొన్నారు.అనారోగ్యంతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు ఈ సహాయం గొప్ప భరోసానిచ్చే చర్యగా మంత్రి సుభాష్ అభివర్ణించారు. ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని, అర్హులైన ప్రతి ఒక్కరికీ సీఎం సహాయనిధి అందేలా కృషి కొనసాగిస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, లబ్ధిదారులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## రూ.1.50 కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన మంత్రి వాసంశెట్టి సుభాష్.





రామచంద్రపురంలో, పలు గ్రామాల్లో రోడ్లు, డ్రైన్లు, పైపులైన్ ప్రారంభం.రామచంద్రపురం, మార్చి ,2( శ్రీచక్ర) రామచంద్రపురం నియోజకవర్గం అభివృద్ధి లక్ష్యంగా రూ.1 కోటి 50 లక్షల వ్యయంతో రామచంద్రపురం పట్టణం, పరిసర గ్రామాల్లో చేపట్టిన మౌలిక వసతుల అభివృద్ధి పనులకు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ శ్రీకారం చుట్టారు.రామచంద్రపురం పట్టణంలోని పలు వార్డుల్లో సీసీ రోడ్లు, సీసీ డ్రైన్లు, తాగునీటి పైపులైన్ నిర్మాణ పనులను మంత్రి, కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం, కూటమి నాయకులు తో కలిసి ప్రారంభించారు. స్థానిక 27వ వార్డులో రూ.10.60 లక్షలతో సీసీ డ్రైన్లు, రూ.18.50 లక్షలతో సీసీ రోడ్లు, 3వ వార్డులో సీసీ రోడ్డు, 7వ వార్డులో రూ.15.60 లక్షలతో సీసీ రోడ్డు, 9వ వార్డులో రూ.16 లక్షలతో సీసీ రోడ్డు, 15వ వార్డులో రూ.8.50 లక్షలతో తాగునీటి పైపులైన్, 16వ వార్డులో రూ.13 లక్షలతో సీసీ డ్రైన్?రోడ్డు, 17వ వార్డులో రూ.7.70 లక్షలతో సీసీ డ్రైన్ పనులను ప్రారంభించారు.అలాగే పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో చోడవరం గ్రామంలో రూ.28 లక్షలతో సీసీరోడ్డు,నరసాపురపుపేటలో నాలుగు సీసీ రోడ్లకు రూ.21 లక్షలు, ఓదూరు గ్రామంలో రూ.11 లక్షలతో సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులకు మంత్రి శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం, మున్సిపల్ కమిషనర్ రాజు, డీఈ శ్రీకాంత్, పంచాయతీరాజ్ డీఈ శ్రీనివాస్, ఏఈ ఏసురత్నం, రామచంద్రపురం పట్టణ?రూరల్ కూటమి పార్టీ నాయకులు పాల్గొన్నారు.ఒకేరోజు అభివృద్ధి పనులను ప్రారంభించడంతో పాటు కొత్త పనులకు శ్రీకారం చుట్టడం పట్ల ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు. ప్రజల మౌలిక సదుపాయాల కల్పనకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి వాసంశెట్టి సుభాష్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. అభివృద్ధి, సంక్షేమం సమపాళ్లలో తీసుకెళ్తూ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్నామన్నారు.

## అంగన్వాడీ సూపర్వైజర్ పై వేధింపుల ఆరోపణలు

నల్గొండ నకిరేకల్ అంగన్వాడీ సెక్టార్ సూపర్వైజర్ జి సునీత ఆగడాలు మితిమీరాయని బాధితులు ఆరోపించారు. అంగన్వాడీ టీచర్లను వేధిస్తున్నట్లు ఆరోపించారు. అంగన్వాడీ టీచర్ల ను వర్గాలుగా విభజించి రాజకీయం చేస్తున్నాట్లు విమర్శించారు. తనకు అనుకూలంగా ఉన్న వర్గానికి ఇష్టానుసారంగా సెలవులు ఇస్తున్నారని అంగన్వాడి టీచర్ నాగమణి అంటున్నారు. ఇదంతా నాపై కుట్ర ని సెక్టార్ సూపర్వైజర్ సునీత అంటున్నారు. అంగన్వాడి టీచర్ నాగమణి భర్త దొడ్డయ్య తన తో దురుసుగా ప్రవర్తించాడు. ఇది బయట పెడుతుందనే ముందస్తుగా నా పైన కుట్ర అని సునీత ఆరోపణ.

# ప్రజా సమస్యలకు పరిష్కారంకోసమే ప్రజాదర్బార్: మంత్రి సుభాష్





రామచంద్రపురం, మార్చి 2( శ్రీచక్ర)ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రజా దర్బార్ నిర్వహించి, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. మంత్రి తన క్యాంపు కార్యాలయంలో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా ప్రజా దర్బార్ నిర్వహించి, వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రజలు తమ సమస్యలను నేరుగా మంత్రికి వివరించగా, ఆయన ఓర్పుతో విని, సంబంధిత అధికారులకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ప్రథమ బాధ్యత అని మంత్రి సుభాష్ స్పష్టం చేస్తూ, కార్మికులు, పేదలు, సామాన్యుల సమస్యలు ఎక్కడ పెండింగ్‌లో ఉండకూడదని అన్నారు. అర్జీలపై నిర్లక్ష్యం చేయకుండా నిర్ణీత గడువులో పరిష్కారం చూపాలని అధికారులకు సూచించారు. ప్రజలకు అందుబాటులో ఉండే పాలన కూటమి ప్రభుత్వ లక్ష్యమని, ప్రజలతో ప్రత్యక్ష సంభాషణ ద్వారానే సుపరిపాలన సాధ్యమని మంత్రి పేర్కొన్నారు. ప్రజా దర్బార్ ద్వారా వచ్చిన ప్రతి అర్జీని పరిశీలించి న్యాయం చేయడం జరుగుతుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కె.వి రాజు, డిఈ శ్రీకాంత్, కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం, జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, గరికపాటి సూర్యనారాయణ, రామచంద్రపురం పట్టణ టిడిపి ఉపాధ్యక్షులు చందమామ వాసు, పట్టణ టిడిపి మాజీ అధ్యక్షులు కడియాల రాఘవన్, క్లస్టర్ ఇంచార్జ్ కంచుమర్తి బాబురావు, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ దంగేటి గౌరీ శంకర్, కవల నానాజీ, యాళ్ళ కృష్ణారావు, నియోజవర్గ రైతు అధ్యక్షులు బలుసు శివప్రసాద్, శివాలయం ట్రస్ట్ బోర్డు చైర్మన్ గణేష్ శర్మ, ఏఎంసి డైరెక్టర్ దడాల నాగార్జున, నియోజవర్గ మహిళా అధ్యక్షురాలు జాస్తి విజయలక్ష్మి, దొమ్మలపాటి విజయలక్ష్మి, బళ్ల లక్ష్మీ కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాద తీవ్రతకు కారణమదేనా..భరోసా ఏదీ



కాకినాడ, మార్చి 2, కాకినాడ జిల్లా సామర్లకోట మండలం వేట్లపాలెంలోని బాణసంచా తయారీ కేంద్రంలో చోటుచేసుకున్న భారీ పేలుడు ఘటన యావత్ రాష్ట్రాన్నిగ్భ్రాంతికి గురిచేసింది. ఈ ఘోర ప్రమాదంలో సుమారు 20 మంది ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరం. విస్ఫోటనం సంభవించిన వెంటనే మంటలు ఉవ్వెత్తున ఎగిసిపడటమే కాకుండా, దాదాపు రెండు గంటల పాటు వరుసగా పేలుళ్లు సంభవించాయి. దీనివల్ల ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు కూడా ఘటనా స్థలానికి చేరుకోలేకపోయారు. చివరకు కొందరు స్థానికులు ధైర్యం చేసి అక్కడికి వెళ్లేసరికే చాలామంది అగ్నికీలలకు ఆహుతయ్యారు. చెల్లాచెదురుగా పడి ఉన్న శరీర భాగాలు అక్కడ నెలకొన్న భీతావహ పరిస్థితికి అద్దం పట్టాయి.ఈ ప్రమాద తీవ్రత పెరగడానికి ఆ ప్రాంత భౌగోళిక పరిస్థితులు కూడా ఒక కారణమని తెలుస్తోంది. బాణసంచా కేంద్రం వరి పొలాల మధ్య ఉండటం, వెళ్లేందుకు సరైన రహదారి లేకపోవడంతో ఫైరింజన్లు, అంబులెన్స్‌లు సకాలంలో చేరుకోలేకపోయాయి. బురదమయంగా ఉన్న పొలాల కారణంగా సహాయక చర్యలకు తీవ్ర ఆటంకం కలిగింది. తీవ్రంగా గాయపడిన వారిని అతికష్టం మీద కాకినాడ జీజీహెచ్ ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం అక్కడ చికిత్స పొందుతున్న వారిలో వేట్లపాలెంకు చెందిన కప్పా వెంకట లక్ష్మి, పెద్దాపురం వాసి మోర్తా శ్రీనుతో పాటు సామర్లకోటకు చెందిన కె. శ్రీను, చిటికెల లక్ష్మి ఉన్నారు. ఈ విపత్కర సమయంలో బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని ప్రభుత్వం ప్రకటించింది.వేట్లపాలెం బాణసంచా కేంద్రంలో జరిగిన ఘోర ప్రమాదంపై కాకినాడ ఆర్‌డీవో మల్లిబాబు స్పందించారు. ఈ తయారీ కేంద్రానికి సంబంధించి అన్ని అనుమతులు ఉన్నాయని, ఈ ఏడాది మార్చి 31వ తేదీ వరకు లైసెన్స్ గడువు ఉందని వివరించారు. అయితే, ప్రమాదం జరిగిన వెంటనే ఘటనకు బాధ్యుడైన యజమాని అక్కడి నుండి పరారయ్యాడని, ప్రస్తుతం అతని కోసం గాలింపు చర్యలు చేపడుతున్నామని అధికారులు తెలిపారు. ప్రాథమిక విచారణ ప్రకారం, వరి పొలాల మధ్య ఆరు షెడ్లలో ఈ బాణసంచా తయారీ సాగుతున్నట్లు అధికారులు గుర్తించారు.ఈ పెను ప్రమాదం జరిగిన సమయంలో కొందరు కార్మికులు భోజనం నిమిత్తం షెడ్ల నుండి బయటకు వెళ్లడం వారి ప్రాణాలను కాపాడింది. లేనిపక్షంలో మరణాల సంఖ్య మరింత ఎక్కువగా ఉండేదని స్థానికులు చెబుతున్నారు. విస్ఫోటనం జరిగిన ధాటికి వేట్లపాలెం గ్రామంలోని పలు ఇళ్ల కిటికీల అద్దాలు పగిలిపోయాయి. ఈ ఘటన స్థానికులను తీవ్ర భయాందోళనలకు గురిచేసింది.ప్రస్తుతం కాకినాడ జీజీహెచ్ లో ఆరుగురు బాధితులు మృత్యువుతో పోరాడుతున్నారు. వీరిలో వేట్లపాలెంకు చెందిన కప్పా వెంకట లక్ష్మి, పెద్దాపురం నివాసి మోర్తా శ్రీను, సామర్లకోటకు చెందిన కె. శ్రీను మరియు చిటికెల లక్ష్మి ఉన్నారు. మెరుగైన వైద్యం అందించాలని ప్రభుత్వం అధికారులను ఆదేశించింది.ప్రమాదం అనేది చెప్పి రాదు.. అలాగని నిర్లక్ష్యం చేయకూడదు. కానీ నిన్న వేట్లపాలెంలో జరిగిన ప్రమాదం దురదృష్టకరం. దానిని రాజకీయ కోణంలో ఎంత మాత్రం చూడకూడదు. అలా చూస్తే దాని కంటే మహా పాపం ఉండదు. ఘటన జరిగి దాదాపు 24 గంటలు అవుతోంది. ఇప్పటికే సీఎం చంద్రబాబు ఘటనా స్థలానికి వెళ్లారు. బాధితులను పరామర్శించారు. మృతుల కుటుంబాలకు నష్టపరిహారం అందించారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలు అందించారు. అయితే ఏదైనా ఘటన జరిగినప్పుడు గంటల వ్యవధిలో పరామర్శిస్తేనే దానికి బాధ్యత అంటారు. అయితే ఇప్పుడు జగన్మోహన్ రెడ్డి తీరుబాటుగా రేపు బాధితుల పరామర్శకు వెళ్తున్నారు. అయితే ఆయన పరామర్శలపై అనేక రకాల విమర్శలు ఉన్నాయి. బాధితులతో ఆయన కేవలం ఐదు నిమిషాలు మాత్రమే గడుపుతారు. కానీ దానికోసం చేసే హంగామా మాత్రం గంటల తరబడి సాగుతుంది. రోడ్లను దిగ్బంధించడం, వేలాది మందితో బలప్రదర్శనకు దిగడం పరిపాటైన విద్యగా మారింది.ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు బాధితులను నిశ్శబ్దంగా వెళ్లి సాయం చేయవచ్చు. కానీ భారీ ఎలివేషన్స్ నడుమ సాయం చేస్తుంటారు. విషాద ఘటనల సమయంలో బాధితుల పరామర్శకు వెళ్ళినప్పుడు పూల వర్షాలు, నినాదాలు, రప్పా రప్పా ఫ్లెక్సీల మధ్య యాత్రలు సాగిస్తుంటారు జగన్ మోహన్ రెడ్డి. పరామర్శించే క్రమంలో రాజకీయం చేయడం మాత్రం ఎంత మాత్రం తగదు. ఈ విషయంలో జగన్మోహన్ రెడ్డి పట్ల ఒక రకమైన విమర్శ ఉంది. నిన్ననే వేట్లపాలెం లో ఘటన జరిగింది. ఆ సమయంలో ఒక్క వైసీపీ నేత కూడా అటువైపు చూడలేదు. అయితే ఇప్పుడు అధినేతను తీసుకొని రేపు బయలుదేరుతున్నారు. ఘటన జరిగినప్పుడు అధికారులు నానా హైరానా పడుతుంటారు. దానికి మించి అన్నట్టు జగన్ పర్యటన సమయంలో ఉంటుంది.

# ఏపీలో కొత్త రాజకీయ పార్టీ

విజయవాడ, మార్చి 2, ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో రెడ్డి సామాజిక వర్గం కొత్త రాజకీయ వేదిక కోసం ఆలోచిస్తున్నదా అనే ప్రశ్న తాజాగా చర్చకు వస్తోంది. వచ్చే ఎన్నికల నాటికి తమకు ప్రత్యేక రాజకీయ పార్టీ అవసరమనే భావన కొంతమంది నేతల్లో బలపడుతున్నట్టు సమాచారం. ఈ దిశగా రాష్ట్రంలోని సీమ ప్రాంతం తో పాటు నెల్లూరు ప్రాంతానికి చెందిన నాయకులు చర్చలు జరుపుతున్నారని రాజకీయ వర్గాలు చెబుతున్నాయి.2019 ఎన్నికల్లో వైఎస్ జగన్ నాయకత్వంలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రెడ్డి వర్గం పెద్దఎత్తున మద్దతు ఇచ్చిన విషయం తెలిసిందే. అయితే తరువాతి కాలంలో తమకు తగిన ప్రాధాన్యం దక్కలేదనే భావన ఆ వర్గంలో పెరిగిందని అంటున్నారు. కొన్ని నియోజకవర్గాల్లో రెడ్లకు ఇవ్వాల్సిన అవకాశాలు ఇతర వర్గాలకు కేటాయించారనే అసంతృప్తి వ్యక్తమైంది. అలాగే పరిశ్రమలు, వ్యాపార రంగాల్లో ఉన్న ప్రముఖులను కూడా ప్రభుత్వం ప్రోత్సహించలేదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.2024 ఎన్నికల ఫలితాల తర్వాత పరిస్థితి మరింత మారిందని విశ్లేషకులు అంటున్నారు. పార్టీ ఓటమి అనంతరం రెడ్డి వర్గంతో ప్రత్యేక సమావేశాలు జరగకపోవడం, వారి సమస్యలపై చర్చలు లేకపోవడం అసంతృప్తికి దారితీసిందని తెలుస్తోంది. ఈ నేపథ్యంలో తమకు సొంత రాజకీయ వేదిక ఉండాలనే ఆలోచన కొంతమంది నాయకుల్లో బలపడుతోంది.మరోవైపు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర బాధ్యతలు చేపట్టిన వైఎస్ షర్మిల వైపు కూడా కొంత ఆశతో చూసినప్పటికీ, ఆమె రాజకీయ వ్యూహాలు భిన్నంగా ఉండటంతో పెద్దగా ఆకర్షణ కలగలేదని అంటున్నారు. తెలుగుదేశం పార్టీలో కూడా రెడ్డి వర్గానికి ప్రాధాన్యం ఉందని చెప్పినా, క్షేత్రస్థాయిలో ఆశించినంత స్థాయి లేదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. భారతీయ జనతా పార్టీ పై హిందుత్వ ముద్ర ఉండటంతో అందరూ ఆ దిశగా వెళ్లడం లేదని చెబుతున్నారు. జనసేన పార్టీ విషయంలో కూడా పెద్ద ఎత్తున మద్దతు కనిపించడం లేదని రాజకీయ పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు.ఈ పరిణామాల మధ్య తెలంగాణ లో నివసిస్తున్న ఏపీకి చెందిన రెడ్డి నాయకులతో కూడా సంప్రదింపులు జరుగుతున్నట్టు సమాచారం. త్వరలో హైదరాబాద్ లో విస్తృత స్థాయి చర్చలు నిర్వహించే ఆలోచన ఉందని చెబుతున్నారు. ఒకవేళ కొత్త పార్టీ ఆవిర్భవిస్తే రాష్ట్ర రాజకీయ సమీకరణాలు మారే అవకాశముందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.అయితే ఈ అంశంపై అధికారిక ప్రకటన ఏదీ వెలువడలేదు.కాంగ్రెస్ పార్టీ అంటేనే రెడ్డి సామాజిక వర్గం. అంతలా ఉండేది ఆ పార్టీలో సామాజిక వర్గ ప్రభావం. అటువంటి కాంగ్రెస్ పార్టీ ఒడిదుడుకులు ఎదుర్కొంటున్న తరుణంలో.. వైయస్ రాజశేఖర్ రెడ్డి కాంగ్రెస్ బాధ్యతలు తీసుకున్నారు. కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తెచ్చేందుకు సుదీర్ఘ పాదయాత్ర చేశారు. రాజశేఖర్ రెడ్డి నాయకత్వం కింద రెడ్డి సామాజిక వర్గమంతా పనిచేసింది. దీంతో 2004లో తొలిసారిగా అధికారంలోకి వచ్చింది.

2009లో సైతం రెండోసారి అధికారం చేపట్టింది కాంగ్రెస్ పార్టీ. దానికి ముమ్మాటికి కారణం రెడ్డి సామాజిక వర్గం మద్దతు. రాజశేఖర్ రెడ్డి మరణంతో రెడ్డి సామాజిక వర్గమంతా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గూటికి చేరింది. ఆ సామాజిక వర్గమంతా జగన్మోహన్ రెడ్డిని ఓన్ చేసుకున్నారు. కానీ ఆయన అనుకున్న స్థాయిలో రెడ్డి సామాజిక వర్గానికి ప్రాధాన్యం ఇవ్వలేదు. రెడ్డి సామాజిక వర్గం నియోజకవర్గాల్లో సైతం ఇతరులకు అవకాశాలు కల్పించారు జగన్మోహన్ రెడ్డి. తన ఐదేళ్ల పాలనలో రెడ్డి సామాజిక వర్గానికి ప్రత్యేకంగా ఒనగూరే ప్రయోజనాలు లేకుండా పోయాయి. దీంతో ఆ సామాజిక వర్గం మొన్నటి ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి సహాయ నిరాకరణ చేసింది.అయితే ఓటమి తర్వాత కూడా జగన్మోహన్ రెడ్డి వైఖరిలో మార్పు రావడం లేదు. రెడ్డి సామాజిక వర్గం విషయంలో ప్రత్యేక ఆలోచనలు చేయడం లేదు. ఈ పరిస్థితుల్లో తమకోసం ఒక ప్రత్యేక రాజకీయ పార్టీ ఏర్పాటు చేయాలన్న నిర్ణయానికి రెడ్డి సామాజిక వర్గం ప్రముఖులు వచ్చినట్లు తెలుస్తోంది. హైదరాబాద్ వేదికగా ఇందుకు సంబంధించి సన్నాహక సమావేశాలు నిర్వహించేందుకు రెడ్డి సామాజిక వర్గం ప్రముఖులు నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. ఒక ప్రత్యేక అజెండాతో ముందుకు సాగుతూ.. ఎన్నికల సమయానికి కలిసివచ్చే రాజకీయ పార్టీలతో ముందడుగు వేసేందుకు నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. అయితే రెడ్డి సామాజిక వర్గానికి సంబంధించి రాజకీయ పార్టీ ఏర్పాటుకు మరికొద్ది నెలలో ఒక తుది రూపు వచ్చే అవకాశం ఉంది. చూడాలి మరి ఏం జరుగుతుందో?కానీ రెడ్డి సామాజిక వర్గంలో జరుగుతున్న చర్చలు మాత్రం రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకున్నాయి. ఒకవేళ ఆ వర్గం ఏకమై కొత్త దిశగా అడుగులు వేస్తే, అది ముఖ్యంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి సవాల్‌గా మారే అవకాశం ఉందని రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి.

# బియ్యం కడిగిన నీళ్ళతో చర్మ సౌందర్యమే కాదు ఆరోగ్యం కూడా.. పారబోయొద్దు!



ప్రతిరోజు మనం తప్పనిసరిగా వంట చేసుకుంటాం. దక్షిణాదిన ముఖ్యంగా అన్నం వండుకు తింటాం. ఈ అన్నం వండడానికి ముందుగా బియ్యాన్ని శుభ్రంగా కడిగి ఆ తర్వాత దానిని ఉడికించి తింటాం. అయితే ఈ బియ్యాన్ని శుభ్రం చేయడానికి నీళ్లను పోసి కడిగిన తర్వాత ఆ నీటిని పారబోస్తాము. బియ్యం కడిగిన నీళ్లు నిరుపయోగమని భావిస్తాం. కానీ బియ్యం కడిగిన నీళ్లు ఎంతో ఉపయోగపడేవని వాటిలో ఎన్నో పోషకాలుంటాయని డైటీషియన్లు చెప్తున్నారు. బియ్యం కడిగిన నీళ్ళతో ఆరోగ్య ప్రయోజనాలు అన్నాన్ని వండడానికి ముందు మూడుసార్లు బియ్యాన్ని కడిగి నీటిని పారబోసే వారు ముఖ్యంగా ఈ విషయాలను తెలుసుకోవాలని చెబుతున్నారు. బియ్యం కడిగిన నీళ్ళల్లో మినరల్స్, విటమిన్స్, అమైనో యాసిడ్స్, ప్రోటీన్లు, యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. వాటి ఆరోగ్య ప్రయోజనాలు తెలిస్తే పొరపాటున కూడా బియ్యం కడిగిన నీళ్లను పారిపోయరు. బియ్యం కడిగిన నీళ్ళతో చర్మ ఆరోగ్యం బియ్యం కడిగిన నీళ్లు మన చర్మ ఆరోగ్యానికి ఎంతగానో దోహదం చేస్తాయి. బియ్యం కడిగిన నీటిలో కాటన్ లేదా శుభ్రమైన గుడ్డను ముంచి ముఖం పైన అప్లై చేయడం వల్ల ముఖం మెరుస్తుంది. ఈ నీటిని స్కిన్ ఫేషియల్ గా కూడా ఉపయోగించవచ్చని చెబుతున్నారు. బియ్యం కడిగిన నీళ్లతో ముఖం కడుక్కుంటే ముఖంపై ఉన్న ముడతలు తగ్గుతాయి. సహజంగా అందం కోసం కొరియన్స్ బియ్యం కడిగిన నీటిని ఎక్కువగా ఉపయోగిస్తారు. బియ్యం కడిగిన నీళ్ళతో జుట్టు ఆరోగ్యం ఇక బియ్యం కడిగిన నీళ్లు మన జుట్టు ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయని చెబుతున్నారు. బియ్యం కడిగిన నీళ్ళల్లో లావెండర్ ఆయిల్ ను కలిపి జుట్టును కడిగినట్లయితే మన జుట్టు బలోపేతం అవుతుంది. జుట్టు ఒత్తుగా పెరగడం మాత్రమే కాకుండా విపరీతంగా జుట్టు రాలడం కూడా తగ్గుతుంది. బియ్యం కడిగిన నీళ్లలో ఉండే పోషకాల కారణంగా అవి తాగినా మంచే జరుగుతుంది. బియ్యం కడిగిన నీళ్ళతో బరువుకు చెక్ బియ్యం కడిగిన నీటిని తాగడం వల్ల కడుపులో మంట, విరోచనాలు వంటి సమస్యలు తగ్గుతాయి. ఈ నీటిలో కాస్త ఉప్పు, కాస్త నెయ్యి, కొంచెం మిరియాలపొడి కలుపుకొని తాగితే జీర్ణశక్తి మెరుగవుతుంది. బియ్యం కడిగిన నీళ్లను తాగడం వల్ల బరువు తగ్గడానికి కూడా ఉపయోగపడుతుంది. ఇది గుండె ఆరోగ్యానికి మంచి చేస్తాయి. మన శరీరంలో చెడు కొలెస్ట్రాల్ ను తగ్గించడానికి ఎంతగానో ఉపయోగపడతాయి. ఇన్ని ప్రయోజనాలను చేకూర్చే రైస్ వాటర్ ను పారబోస్తే నష్టం జరిగేది మనకే..

# ఇడ్లీలో క్యాన్సర్ కారకాలు.. ఆరోగ్య శాఖ నివేదికలో విస్తుపోయే నిజాలు వెలుగులోకి..!



ఇడ్లీ... పేరు వింటేనే నోరూరించే ఆహారం. దక్షిణ భారతదేశంలో ఇది ఒక ముఖ్యమైన ఆహారం మాత్రమే కాదు, ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మందికి ఇష్టమైన అల్పాహారం కూడా. పేద, ధనిక అనే తేడా లేకుండా, చిన్న పిల్లల నుండి వృద్ధుల వరకు అందరూ ఇడ్లీని సాంబార్‌తో కలిపి తినడానికి ఇష్టపడతారు. ఆరోగ్యకరమైన కార్బోహైడ్రేట్లు మరియు ప్రోటీన్‌ను అందించే ఈ ఆహారం సులభంగా జీర్ణమవుతుంది. అంతేకాదు, ఇడ్లీని తయారు చేయడానికి నూనె లేదా ఎక్కువ మసాలాలు కూడా అవసరం లేదు. అందుకే చాలామంది ఆరోగ్యకరమైన అల్పాహారంగా ఇడ్లీని ఎంచుకుంటారు. కానీ, బెంగళూరు నగరంలో వెలుగులోకి వచ్చిన ఒక సంచలన విషయం ఇడ్లీ ప్రియులను షాక్‌కు గురిచేసింది. బెంగళూరులోని ఆరోగ్య శాఖ అధికారులు జరిపిన అధ్యయనంలో కొన్ని రెస్టారెంట్లు , వీధి వ్యాపారులు ఇడ్లీలను తయారుచేసే విధానం క్యాన్సర్‌కు కారణమయ్యే ప్రమాదం ఉందని తేలింది. ఈ వార్త ఇడ్లీ ప్రియులను తీవ్రగ్భ్రాంతిని గురిచేస్తుంది.ఆ బెంగళూరు ఆరోగ్య శాఖ అధికారులు నగరంలోని హోటళ్లు ,వీధి వ్యాపారులు ఇడ్లీలను ఎలా తయారుచేస్తున్నారో తెలుసుకోవడానికి ఒక ప్రత్యేక అధ్యయనం నిర్వహించారు. దీనిలో భాగంగా, నగరంలోని వివిధ ప్రాంతాల నుండి ఇడ్లీ నమూనాలను సేకరించి ప్రయోగశాలలో పరీక్షించారు. ఈ పరీక్షల్లో విస్తుపోయే విషయాలు విషయాలు వెలుగులోకి వచ్చాయి. అనేక ఇడ్లీ నమూనాలలో క్యాన్సర్ కారక రసాయనాలు ఉన్నాయని అధికారులు గుర్తించారు. దాదాపు 500 ఇడ్లీ నమూనాలను పరీక్షించిన ఆరోగ్య శాఖ, వాటిలో 35 నమూనాలలో క్యాన్సర్ కారక రసాయనాలు ఉన్నాయని నిర్ధారించింది. ఈ రసాయనాలు వినియోగదారులలో క్యాన్సర్ వచ్చే ప్రమాదాన్ని పెంచుతాయని అధికారులు హెచ్చరిస్తున్నారు. ఇంకా వందలాది నమూనాల పరీక్ష ఫలితాలు రావాల్సి ఉంది. ఈ ఫలితాలు ఇప్పుడు అందరిని ఆందోళన కలిగిస్తుంది.

# హెచ్చరిక: ఈ ఆహారాలు తిన్నారో విషంతో సమానం.. బకెట్ తన్నేస్తారు!



ఆధునిక ఉరుకుల పరుగుల జీవితంతో మనం తీసుకుంటున్న కొన్ని ఆహారాలు, పానీయాలపై ప్రపంచ ఆరోగ్య సంస్థ మరోసారి ఆందోళన వ్యక్తం చేసింది. ప్రతి రోజూ సమతుల్యమైన ఆహారం తీసుకోవడంతో పాటు ఫిట్‌నెస్‌కు ప్రాధాన్యమివ్వడం చాలా అవసరం అని నొక్కి చెప్పింది. ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహించే ప్రయత్నంలో భాగంగా, డబ్ల్యూహెచ్ఓ వివిధ రకాల అనారోగ్యకరమైన ఆహారాలను గుర్తించింది. వాటిని తినడం మానుకోవాలని సిఫార్సు చేసింది. ఈ ఆహారాలు ఆరోగ్య సమస్యలకు దోహదం చేస్తాయని, మొత్తం శ్రేయస్సును ప్రతికూలంగా ప్రభావితం చేస్తాయని డబ్ల్యూహెచ్ఓ పేర్కొంది. తీపి పానీయాలు: ఈ పానీయాలలో సోడా, పండ్ల రసాలు, స్పోర్ట్స్ డ్రింక్స్ , ఎనర్జీ డ్రింక్స్ ఉన్నాయి. వీటిలో చక్కెర అధికంగా ఉంటుంది, ఇది బరువు పెరగడానికి, టైప్ 2 డయాబెటిస్‌కు, ఇతర ఆరోగ్య సమస్యలకు దారితీస్తుంది. డబ్ల్యూహెచ్ఓ చక్కెర పానీయాలను వీలైనంత వరకు పరిమితం చేయాలని లేదా పూర్తిగా నివారించాలని సిఫార్సు చేస్తోంది. ప్రాసెస్ చేసిన ఆహారాలు: ప్రాసెస్ చేసిన ఆహారాలలో ప్యాక్ చేసిన స్నాక్స్, రెడీ-టు-ఈట్ మీల్స్, ప్రాసెస్ చేసిన మాంసాలు (సాసేజ్‌లు, బేకన్ మొదలైనవి) , ఫాస్ట్ ఫుడ్ ఉన్నాయి. ఈ ఆహారాలలో సాధారణంగా ఉప్పు, చక్కెర మరియు అనారోగ్యకరమైన కొవ్వులు అధికంగా ఉంటాయి. అలాగే పోషకాలు తక్కువగా ఉంటాయి. వీటిని ఎక్కువగా తీసుకోవడం గుండె జబ్బులు, స్ట్రోక్ మరియు కొన్ని రకాల క్యాన్సర్‌లకు దారితీస్తుంది. డబ్ల్యూహెచ్ఓ ప్రాసెస్ చేసిన ఆహారాల వినియోగాన్ని తగ్గించాలని , తాజా, ప్రాసెస్ చేయని ఆహారాలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచిస్తోంది. ట్రాన్స్ ఫ్యాట్స్ అధికంగా ఉండే ఆహారాలు: ట్రాన్స్ ఫ్యాట్స్ అనేవి అనారోగ్యకరమైన కొవ్వుల రకం, వీటిని ఎక్కువగా ప్రాసెస్ చేసిన , వేయించిన ఆహారాలలో కనుగొనవచ్చు. ఇవి చెడు కొలెస్ట్రాల్‌ను పెంచుతాయి . మంచి కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తాయి, తద్వారా గుండె జబ్బుల ప్రమాదాన్ని పెంచుతాయి. డబ్ల్యూహెచ్ఓ ట్రాన్స్ ఫ్యాట్స్ అధికంగా ఉండే ఆహారాలను పూర్తిగా నివారించాలని సిఫార్సు చేస్తోంది. ఉప్పు ఎక్కువగా ఉండే ఆహారాలు: ఉప్పు ఎక్కువగా తీసుకోవడం అధిక రక్తపోటుకు దారితీస్తుంది, ఇది గుండె జబ్బులు, స్ట్రోక్‌కు ప్రధాన ప్రమాద కారకం. ప్రాసెస్ చేసిన ఆహారాలు, స్నాక్స్ , రెస్టారెంట్ ఆహారాలలో ఉప్పు ఎక్కువగా ఉంటుంది. డబ్ల్యూహెచ్ఓ రోజుకు 5 గ్రాముల కంటే తక్కువ ఉప్పు తీసుకోవాలని సిఫార్సు చేస్తోంది.శుద్ధి చేసిన కార్బోహైడ్రేట్లు: శుద్ధి చేసిన కార్బోహైడ్రేట్లలో తెల్ల బియ్యం, తెల్ల బ్రెడ్, పాస్తా వంటివి ఉన్నాయి. వీటిలో ఫైబర్ , పోషకాలు తక్కువగా ఉంటాయి. రక్తంలో చక్కెర స్థాయిలను త్వరగా పెంచుతాయి. ఇది బరువు పెరగడానికి, టైప్ 2 డయాబెటిస్‌కు దారితీస్తుంది. డబ్ల్యూహెచ్ఓ శుద్ధి చేసిన కార్బోహైడ్రేట్లను తక్కువగా తీసుకోవాలని, తృణధాన్యాలు, పండ్లు, కూరగాయల వంటి సంక్లిష్ట కార్బోహైడ్రేట్లకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచిస్తోంది. వేయించిన ఆహారాలు: వేయించిన ఆహారాలలో కొవ్వులు , కేలరీలు అధికంగా ఉంటాయి. తరచుగా తినడం బరువు పెరగడానికి , ఇతర ఆరోగ్య సమస్యలకు దారితీస్తుంది. డబ్ల్యూహెచ్ఓ వేయించిన ఆహారాల వినియోగాన్ని పరిమితం చేయాలని , కాల్చిన, ఉడికించిన లేదా ఆవిరిలో ఉడికించిన ఆహారాలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచిస్తోంది. ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లు: డబ్ల్యూహెచ్ఓ సిఫార్సు చేసిన అనారోగ్యకరమైన ఆహారాలను నివారించడం ఆరోగ్యకరమైన జీవనశైలికి ఒక ముఖ్యమైన భాగం. ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లను పెంపొందించుకోవడానికి కొన్ని సూచనలు చేసింది. ప్రాసెస్ చేయని, సహజమైన ఆహారాలకు ప్రాధాన్యత ఇవ్వండి: పండ్లు, కూరగాయలు, తృణధాన్యాలు, లీన్ ప్రోటీన్, ఆరోగ్యకరమైన కొవ్వులు వంటి ఆహారాలపై దృష్టి పెట్టండి. ఇంట్లోనే వంట చేసుకోండి: ఇంట్లో వంట చేయడం ద్వారా మీరు మీ ఆహార పదార్థాలను , వంట పద్ధతులను నియంత్రించవచ్చు. మీరు కొనుగోలు చేసే ఆహారాల లేబుల్స్‌ను జాగ్రత్తగా చదవండి . చక్కెర, ఉప్పు , అనారోగ్యకరమైన కొవ్వులు అధికంగా ఉండే ఆహారాలను నివారించండి. మీరు తినే ఆహారం పరిమాణంపై శ్రద్ధ వహించండి . అతిగా తినడం మానుకోండి. రోజూ వ్యాయామం చేయడం: ఆరోగ్యకరమైన బరువును నిర్వహించడానికి మరియు మొత్తం ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి క్రమం తప్పకుండా వ్యాయామం చేయండి. చక్కెర పానీయాలకు బదులుగా నీరు ఎక్కువగా త్రాగండి. ఈ మార్గదర్శకాలను అనుసరించడం ద్వారా, అనారోగ్యకరమైన ఆహారాలను నివారించడం ద్వారా, మీరు మీ ఆరోగ్యాన్ని మెరుగుపరచుకోవచ్చని చిఊూ సూచించింది. దీర్ఘకాలిక వ్యాధుల ప్రమాదాన్ని తగ్గించుకోవచ్చు. ఆరోగ్యకరమైన ఆహారం ఆరోగ్యకరమైన జీవనశైలిలో ముఖ్యమైన భాగమని గుర్తుంచుకోవాలని తెలిపింది.



# శరీరంలో హిమోగ్లోబిన్ తగ్గిందా.. ఆహారంలో ఇవి చేర్చుకోండి !

హిమోగ్లోబిన్ అనేది ఎర్ర రక్త కణాలలో కనిపించే ఒక ప్రోటీన్, ఇది ఊపిరితిత్తుల నుండి శరీరంలోని మిగిలిన భాగాలకు ఆక్సిజన్‌ను తీసుకువెళుతుంది. హిమోగ్లోబిన్ స్థాయిలు తక్కువగా ఉన్నప్పుడు, అలసట, బలహీనత , శ్వాస ఆడకపోవడం వంటి లక్షణాలకు దారి తీస్తుంది. ఇది శరీరానికి అత్యంత ముఖ్యమైనది. మారుతున్న జీవనవిధానంతో చాలామందిలో హిమోగ్లొబిన్ శాతం తగ్గిపోయి అనేక సమస్యలకు దారితీస్తుంది. ఈ నేపథ్యంలో దీనిని పెంచుకోవాల్సిన అవసరం ఉంది. హిమోగ్లోబిన్ స్థాయిలను పెంచడానికి అనేక మార్గాలు ఉన్నాయి, ఆహారం తీసుకోవడం వాటిలో ఒకటి. ఐరన్, ఫోలేట్ మరియు విటమిన్ ః12 అధికంగా ఉండే ఆహారాలు హిమోగ్లోబిన్ స్థాయిలను పెంచడంలో సహాయపడతాయి.హిమోగ్లోబిన్ స్థాయిలను పెంచే ఆహారాలు: మాంసం – పౌల్ట్రీ: హిమోగ్లోబిన్ స్థాయిలను పెంచడానికి ఐరన్ ప్రధానమైన పోషకం. ఇనుముతో కూడిన ఆహారం తినడం ద్వారా ఎర్ర రక్త కణాల ఉత్పత్తి పెరుగుతుంది. దీనికి గొడ్డు మాంసం, కాలేయం , చికెన్ ముఖ్యంగా మంచి ఎంపికలు. సముద్రపు ఆహారం కూడా హీమ్ ఐరన్ యొక్క మంచి మూలం. సాల్మన్, ట్యూనా చేపలతో పాటు రొయ్యలు తీసుకోవచ్చు. ఇవి శరీరం సులభంగా గ్రహించగలదు. ఆకు కూరలు: ముదురు ఆకుపచ్చ కూరగాయలు ఐరన్ యొక్క మంచి మూలం, ఇది శరీరం హీమ్ ఐరన్ వలె సులభంగా గ్రహించదు. అయినప్పటికీ, ముదురు ఆకుపచ్చ కూరగాయలు ఇప్పటికీ ఐరన్ యొక్క విలువైన మూలం . సమతుల్య ఆహారంలో భాగంగా ఉండాలి. బచ్చలికూర, కాలే , బ్రోకలీ మంచి ఎంపికలు. చిక్కుళ్ళు నాన్-హీమ్ ఐరన్ యొక్క మంచి మూలం. బీన్స్, కాయధాన్యాలు , బఠానీలు తీసుకుంటే ఆరోగ్యానికి మంచిది. గింజలు – విత్తనాలు: గింజలు , విత్తనాలు నాన్-హీమ్ ఐరన్ యొక్క మంచి మూలం. గుమ్మడికాయ గింజలు, జీడిపప్పు, బాదం మంచి ఎంపికలు. తృణధాన్యాలు , రొట్టెలు వంటి కొన్ని ఆహారాలు ఐరన్‌తో బలవర్థకం చేయబడతాయి. ఈ ఆహారాలు ఐరన్ యొక్క మంచి మూలం, ముఖ్యంగా మాంసం తినని వ్యక్తులకు. పండ్లు: సిట్రస్ పండ్లు, బెర్రీలు , ఎండుద్రాక్ష వంటి పండ్లు విటమిన్ సి అధికం. ఇది నాన్-హీమ్ ఐరన్ శోషణను మెరుగుపరుస్తుంది. ఎండు ద్రాక్ష, ఖర్జూరాలు, ప్రూనే వంటి ఎండిన పండ్లు ఐరన్ యొక్క సాంద్రీకృత మూలాలు. అయితే వీటిని తీసుకోవడం తోపాటు కొన్నింటికి దూరంగా ఉండాలి. కొన్ని ఆహారాలు ఐరన్ శోషణకు ఆటంకం కలిగిస్తాయి. ఈ ఆహారాలలో టీ, కాఫీ , పాలు ఉన్నాయి. క్రమం తప్పకుండా వ్యాయామం చేయండి: క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం వల్ల ఎర్ర రక్త కణాల ఉత్పత్తిని పెంచడం ద్వారా హిమోగ్లోబిన్ స్థాయిలను మెరుగుపరచడంలో సహాయపడుతుంది. తగినంత నిద్రపోవడం మీ శరీరానికి ఎర్ర రక్త కణాలను తయారు చేయడానికి దోహదపడుతుంది. ఈ ఆహారాలను తీసుకోవడ వల్ల మీరు మీ హిమోగ్లోబిన్ స్థాయిలను పెంచుకోవచ్చు . మీ మొత్తం ఆరోగ్యాన్ని మెరుగుపరచుకోవచ్చు. అయినప్పటికీ, మీ హిమోగ్లోబిన్ స్థాయిల గురించి మీకు ఏవైనా ఆందోళనలు ఉంటే మీ వైద్యుడిని సంప్రదించడం చాలా ముఖ్యం..



# ఐ బ్రోస్ థ్రెడ్డింగ్ చేయిస్తున్నారా? అయితే ఈ షాకింగ్ న్యూస్ మీ కోసమే!

చాలామంది మహిళలు ఐబ్రోస్ థ్రెడ్డింగ్ చేయిస్తూ ఉంటారు. అయితే ఐబ్రోస్ థ్రెడ్డింగ్ చేయించి ఒక మంచి షేప్ లో ఉంటే అందంగా ఉంటుందని మహిళలు భావిస్తారు. అయితే కనుబొమ్మలను థ్రెడ్డింగ్ చేయించడం అనర్థాలకు దారి తీస్తుందని చెబుతున్నారు. కనుబొమ్మలను థ్రెడ్డింగ్ చేయించడం వల్ల కళ్లపై ఉన్న సున్నితమైన చర్మానికి చిరాకు కలుగుతుందని. కొంతమందిలో కనుబొమ్మల వద్ద ఎర్రగా మారుతుందని, అసౌకర్యం కలుగుతుందని చెబుతున్నారు. ఐ బ్రోస్ చేయించుకునే ఈ ప్రమాదం కనుబొమ్మ ప్రాంతం చుట్టూ సున్నితమైన చర్మం ఉండడం వల్ల కనుబొమ్మలను షేప్ చేసేవారు సరిగ్గా చేయకపోతే ఇన్ఫెక్షన్ వచ్చే ప్రమాదం ఉందని, చర్మం రంగు మారే సమస్య కూడా రావచ్చని చెబుతున్నారు. అంతేకాదు అన్నిటికంటే ముఖ్యంగా ఐబ్రోస్ చేయించుకుంటే జ్ఞాపకశక్తి బాగా తగ్గుతుందని, ఎక్కువగా దేనిని గుర్తు పెట్టుకోలేని పరిస్థితి వస్తుందని హెచ్చరిస్తున్నారు. కొందరిలో ఐబ్రోస్ చేయించుకున్నాక ఈ సమస్యలు వచ్చే అవకాశం కొందరిలో ఐబ్రోస్ చేయించుకున్న తర్వాత వాపు వచ్చే సమస్య కూడా ఉందని చెబుతున్నారు. సహజంగా ఐబ్రోస్ చేయడానికి ఉపయోగించేది దారమే కాబట్టి, ఇందులో రసాయనాలు వాడకం ఉండకపోయినప్పటికీ కొంతమందిలో ఇది అలర్జీలను కలిగిస్తుందని చెబుతున్నారు. ఐబ్రోస్ చేస్తున్న సమయంలో సాధారణంగా నొప్పి వస్తుందని చెబుతున్నారు. ఐ బ్రోస్ తో కొందరికి ఇన్ఫెక్షన్స్ ఐబ్రోస్ చేయడం వల్ల కనుబొమ్మల చుట్టూ ఉండే స్కిన్ పోర్స్ తెరుచుకుంటాయి.దీనివల్లనే అనేక రకాల ఇన్ఫెక్షన్స్ వచ్చే అవకాశం ఉంటుంది. ఆ ఇన్ఫెక్షన్ మొటిమలుగా మారే అవకాశం కూడా ఉంటుంది. ఇక స్కిన్ పోర్స్ మూసుకోవడానికి ఏదైనా లోషన్ కానీ రోజ్ వాటర్ కానీ అప్లై చేయాలి మాత్రం ఐబ్రోస్ చేయించుకోవడం వల్ల ఎటువంటి ఇబ్బంది ఉండదని, ఈ ప్రక్రియ కనుబొమ్మలకు నిర్దిష్టమైన ఆకారాన్ని ఇస్తుందని, ముఖం యొక్క అందాన్ని మరింత పెంచుతుందని ఇది పూర్తిగా సహజమైనదని చెబుతున్నారు.ఎటువంటి రసాయనాలు ఉపయోగించకుండా చేసే ఈ ప్రక్రియలో ఎటువంటి ప్రమాదం ఉండదని కొందరు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.



# స్పోర్ట్స్ న్యూస్


## 2011 ప్రపంచ కప్: అదే 97 పరుగులు.. గంభీర్ చారిత్రాత్మక నాక్‌ను గుర్తు చేసిన సంజు శాంసన్



టీ20 ప్రపంచ కప్ 2026 దాదాపు ముగింపు దశకు చేరుకుంది. ప్రస్తుతం ఎక్కడ చూసిన సంజు నామస్మరణ మార్మోగిపోతోంది. విండీస్‌పై అతడు చేసిన విధ్వంసం అలాంటిది మరి. 50 బంతులు, 12 ఫోర్లు, 4 సిక్స్‌లు.. మొత్తంగా చేసిన పరుగులు 97. సంజు జట్టుకే భారం అన్నారు.. అవకాశాలు ఇచ్చినా ఉపయోగించుకోడని విమర్శించారు. తన 11 ఏళ్ల కెరీర్‌లో మైదానంలో కంటే డగౌట్‌లోనే ఎక్కువగా గడిపాడు. అయినా ఎక్కడా తనలో ఆత్మవిశ్వాసం తగ్గలేదు. చావో రేవో లాంటి మ్యాచ్‌లో తానేంటో నిరూపించుకున్నాడు. సంజు ఇప్పుడు జట్టుకు అవసరం అనేలా బ్యాట్‌తో సమాధానం చెప్పాడు.అయితే 2011 వన్డే ప్రపంచ కప్ గెలుపులో కీలక పాత్ర పోషించినా గుర్తింపు రాని ప్లేయర్ గురించి ఇప్పుడు అంతటా మాట్లాడుకుంటున్నారు. అతడే ప్రస్తుత టీమిండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్! ఇప్పుడు ఇతడి గురించి ఎందుకు చర్చ మొదలైందంటే.. 2011 వన్డే ప్రపంచ కప్‌లో శ్రీలంకపై మ్యాచ్‌లో గంభీర్ చేసిన పరుగులు కూడా 97. ఎంఎస్ ధోనీ లాంగాన్ మీదుగా కొట్టిన సిక్స్‌ను భారత అభిమానులు ఎప్పటికీ మర్చిపోలేరు. ఆ సిక్స్‌తో టీమిండియా విజయం సాధించి.. దాదాపు 28 ఏళ్ల తర్వాత రెండో వన్డే ప్రపంచ కప్‌ను సగర్వంగా ముద్దాడింది.కానీ.. ఆ మ్యాచ్‌లో గంభీర్ ఆడిన కీలక ఇన్నింగ్స్‌ను ఎవ్వరూ గుర్తుంచుకోలేకపోయారు. కారణం.. ధోనీ(91×) ఆఖరి వరకు క్రీజులో నిలబడి విన్నింగ్ షాట్ స్వయంగా కొట్టి జట్టును గెలిపించడమే. 97 పరుగులు చేసినప్పటికీ సెంచరీకి మూడు పరుగుల దూరంలో గంభీర్ పెరీరా బౌలింగ్‌లో క్లీన్ బౌల్డ్ అయి పెవిలియన్‌కు చేరాడు. అందుకే ఆఖరి వరకు నిలబడిన ధోనీకే ఎక్కువ క్రెడిట్స్ దక్కాయి. అమీతుమీ తేల్చుకోవాల్సిన మ్యాచ్‌లో బలమైన విండీస్‌పై ఆఖరి వరకు నిలబడి పోరాడి.. విన్నింగ్ షాట్ కొట్టి జట్టును గెలిపించాడు కాబట్టే సంజుపై ఇప్పుడు ప్రశంసల జల్లు కురుస్తోంది. ఏదేమైనా సెంచరీ కానీ సెంచరీ.. ఆ 97 పరుగులే లేకపోతే నాడు దేశానికి రెండో ప్రపంచ కప్ దక్కేదా? నేడు ప్రపంచ కప్ దక్కించుకోవడానికి మరో దశకు చేరుకునేవాళ్లమా!

## టీ20 డబ్ల్యూసీ: సంజుపై టీమిండియా కోచ్ గంభీర్ కీలక కామెంట్స్

స్పోర్ట్స్ డెస్క్: ఒక మ్యాచ్.. ఒక్కే ఒక్క మ్యాచ్ ఒక ప్లేయర్ స్థితిని మార్చేసింది. అప్పటి వరకు ఎన్నో అవమానాలు, ఛీత్కారములు ఎదుర్కొన్న వ్యక్తి.. కీలక మ్యాచ్‌లో అద్భుతంగా ఆడి.. ప్రశంసలు అందుకున్నాడు. అతడే టీమిండియా ఓపెనర్, వికెట్ కీపర్ సంజు శాంసన్ టీ20 ప్రపంచ కప్ 2026లో భాగంగా వెస్టిండీస్‌తో జరిగిన డూ ఆర్ డై మ్యాచ్‌లో 97 పరుగులతో అజేయంగా నిలిచాడు. భారత్ సెమీస్‌కు చేరిందంటే.. అందుకు కారణం సంజునే. తాజాగా అతడిపై ప్రశంసల వర్షం కురుస్తోంది. టీమిండియా హెడ్‌కోచ్ గౌతం గంభీర్ సంజు శాంసన్‌పై ప్రశంసలు కురిపించాడు.సంజు శాంసన వరల్డ్‌క్లాస్ ప్లేయర్ అంటూ గంభీర్ ఆకాశానికెత్తాడు. సరైన సమయంలో రాణించి తన విలువను మరోసారి చాటుకున్నాడని గంభీర్ కొనియాడాడు. 'సంజు మంచి ప్లేయర్ అనే విషయం అందరికీ తెలుసు. అతని ప్రతిభ గురించి ఎవరికీ సందేహం అవసరం లేదు. అయితే, కొన్నిసార్లు అతడు విఫలమైనా మద్దతుగా నిలవడం అవసరం. మేము కూడా అదే పని చేశాము. జట్టుకు అతడి అవసరం ఉ



న్న కీలక సమయంలో రాణించి.. సత్తా చాటాడు. తన పూర్తి స్థాయి నైపుణ్యాలను ప్రదర్శించి.. జట్టుకు విజయం అందించాడు. అతడు వరల్డ్‌క్లాస్ ప్లేయర్ అని నేను తరచూ చెబుతూ ఉంటాను. ఇకపై కూడా అతడి నుంచి ఇలాంటి ఇంకెన్నో ఇన్నింగ్స్ చూడాలని కోరుకుంటున్నా. సెమీఫైనల్‌కు వెళ్లే కీలక మలుపులో అతను తన అసలైన సామర్థ్యాన్ని ప్రపంచానికి చాటి చెప్పాడు' అని సంజును గంభీర్ ప్రశంసించాడు.కాగా వెస్టిండీస్‌తో(చివబవి ఎనిటతివబ) చావోరేవో తేల్చుకోవాల్సిన మ్యాచ్‌లో టీమిండియా ఐదు వికెట్ల తేడాతో విజయం సాధించిన సంగతి తెలిసిందే. కోల్‌కతాలో టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన విండీస్.. నిర్ణీత 20 ఓవర్లలో నాలుగు వికెట్ల నష్టానికి 195 పరుగులు భారీ స్కోర్ చేసింది.లక్ష్య ఛేదనకు దిగిన టీమిండియా 19.2 ఓవర్లలో ఐదు వికెట్లు నష్టపోయి 199 పరుగులు సాధించింది. ఓపెనర్ గా వచ్చిన సంజు శాంసన్ (97×) చివరి వరకు ఉండి.. భారత్‌ను విజయ తీరాలకు చేర్చాడు. ఫలితంగా ఐదు వికెట్ల తేడాతో గెలిచి గ్రూప్-1 నుంచి సౌతాఫ్రికాతో పాటు సెమీస్ బెర్తు ఖరారు చేసుకుంది. ముంబై వేదికగా గురువారం సెమీ ఫైనల్లో టీమిండియా ఇంగ్లండ్‌తో అమీతుమీ తేల్చుకుంటుంది.

## ఆ ఫ్లాప్ స్టార్‌ను తప్పించండి.. నెటిజన్ల డిమాండ్!

టీమిండియా విధ్వంసకర ఓపెనర్ అభిషేక్ శర్మపై నెటిజన్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అతన్ని పక్కన పెట్టాల్సిన సమయం ఆసన్నమైందని కామెంట్ చేస్తున్నారు. ఎన్నో ఆశలు పెట్టుకున్న అభిషేక్ శర్మ ఆటతీరు అస్సలు మారడం లేదు.ఈ టోర్నీలో వరుసగా మూడు మ్యాచ్‌ల్లో డకౌట్ అయిన అభిషేక్ శర్మ.. జింబాబ్వేతో మ్యాచ్‌లో హాఫ్ సెంచరీతో టచ్‌లోకి వచ్చినట్లు కనిపించాడు. కానీ కీలకమైన వెస్టిండీస్‌తో 10 పరుగులకే వెనుదిరిగాడు. ఆఫ్ స్పిన్నర్‌ను ఆడటంలో తన తడబాటును కొనసాగిస్తున్నాడు.6 మ్యాచ్‌ల్లో కేవలం 80 పరుగులు మాత్రమే చేశాడు. మునపటిలా స్వేచ్ఛగా షాట్లు ఆడలేకపోతున్నాడు. బ్యాటింగే కాదు.. ఫీల్డింగ్‌లోనూ తీవ్రంగా నిరాశపరుస్తున్నాడు. విండీస్‌తో మ్యాచ్‌లో రెండు సునాయసమైన క్యాచ్‌లను నేలపాలు




చేశాడు. సంజూ శాంసన్ పుణ్యమా.. ఈ మ్యాచ్‌లో భారత్ గట్టెక్కింది. లేకుంటే అభిషేక్ శర్మ తీవ్ర విమర్శలు ఎదుర్కొనేవాడు. అతన్ని పక్కన పెట్టి రింకూ సింగ్ లేదా ఎక్స్‌ట్రా బౌలర్‌ను ఆడించాలని నెటిజన్లు పిలుపునిస్తున్నారు.అభిషేక్ శర్మ జట్టుకు భారంగా మారాడని మండిపడుతున్నారు. అభిషేక్ శర్మ కాటేరమ్మ కొడుకు కాదని, శాతగాని కొడుకు అని ఘాటుగా విమర్శలు గుప్పిస్తున్నారు. సంజూ శాంసన్ ఫామ్‌లోకి వచ్చిన నేపథ్యంలో అభిషేక్ శర్మను పక్కన పెట్టి ఇషాన్ కిషన్‌ను ఓపెనర్‌గా ఆడించాలని డిమాండ్ చేస్తున్నారు. జింబాబ్వేతో మ్యాచ్‌లో హాఫ్ సెంచరీతో రాణించినా తన శైలికి భిన్నంగా ఆడాడు. ఈ క్రమంలోనే అభిషేక్ శర్మకు బదులు ఇతర ఆటగాళ్లకు అవకాశాలు ఇవ్వాలని సూచిస్తున్నారు.ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన వెస్టిండీస్ నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్లకు 195 పరుగులు చేసింది. రోస్టన్ ఛేజ్(25 బంతుల్లో 5 ఫోర్లు, సిక్స్‌తో 40), రోవ్‌మన్ పోవెల్(19 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్స్‌లతో 34 నాటౌట్), జాసన్ హోల్డర్(22 బంతుల్లో 2 ఫోర్లు, 3 సిక్స్‌లతో 37 నాటౌట్) టాప్ స్కోరర్లుగా నిలిచారు. భారత బౌలర్లలో జస్‌ప్రీత్ బుమ్రా(2/36) రెండు వికెట్లు తీయగా.. హార్దిక్ పాండ్యా, వరుణ్ చక్రవర్తీ తలో వికెట్ తీసారు.అనంతరం భారత్19.2 ఓవర్లలో 5 వికెట్లకు 199 పరుగులు చేసి గెలుపొందింది. సంజూ శాంసన్ (50 బంతుల్లో 12 ఫోర్లు, 4 సిక్స్‌లతో 97 నాటౌట్) ఒక్కడే అజేయ హాఫ్ సెంచరీతో రాణించగా.. తిలక్ వర్మ(15 బంతుల్లో 4 ఫోర్లు, సిక్స్‌తో 27) కీలక ఇన్నింగ్స్ ఆడాడు. వెస్టిండీస్ బౌలర్లలో జాసన్ హోల్డర్(2/38), షమార్ జోషెఫ్(2/42) రెండేసి వికెట్లు తీయగా.. అకీల్ హోస్సేన్ ఒక వికెట్ తీసాడు.

## అతడి హార్డ్ వర్క్ వల్లే సాధ్యమైంది.. సంజుపై సూర్య ప్రశంసలు



టీ20 ప్రపంచ కప్ 2026 సూపర్ 8లో భాగంగా కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్ వేదికగా వెస్టిండీస్‌తో జరిగిన మ్యాచ్‌లో టీమిండియా 5 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. దీంతో సెమీస్‌కు అర్హత సాధించింది. ఈ మ్యాచ్‌లో ఓపెనర్ సంజు శాంసన్(97×) అద్భుత ఇన్నింగ్స్ ఆడాడు. ఈ నేపథ్యంలో మ్యాచ్ అనంతరం టీమిండియా కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్.. సంజు గురించి కీలక వ్యాఖ్యలు చేశాడు'మేం ఆడిన విధానంతో మాకు చాలా ఆనందంగా ఉంది. చావో రేవో తేల్చుకోవాల్సిన మ్యాచ్‌లో టీమిండియా ప్లేయర్లంతా అద్భుతంగా ఆడారు. ముఖ్యంగా సంజు శాంసన్ గురించి చెప్పాలి. ఓపికగా ఎదురుచూసిన మంచి మనుషులకు ఎప్పటికైనా మంచే జరుగుతుంది. సంజు విషయంలో అదే జరిగింది. ఇదంతా అతడి హార్డ్ వర్క్ వల్లే సాధ్యమైంది. అతడు ఆడిన విధానం జట్టుకు విజయాన్ని అందించింది. మరోవైపు మా బౌలర్లు ప్రణాళిక ప్రకారమే బంతులు సంధించారు. అలాగే బ్యాటర్లు కూడా బాగా ఆడారు. భాగస్వామ్యాలే కీలకం అయ్యాయి. క్రికెట్‌లో ఒత్తిడి సాధారణం. కానీ అలాంటి పరిస్థితుల్లోనూ ధైర్యంగా బ్యాటర్లు పరుగులు తీయాలి. ఒత్తిడి లేకుండా ఆనందమే లేదు' అని సూర్య పేర్కొన్నాడు.

## భారత్ పై ఓడినా.. పాక్ ప్లేయర్ రికార్డ్‌ను బ్రేక్ చేసిన వెస్టిండీస్ బ్యాటర్



స్పోర్ట్స్ డెస్క్: టీ20 వరల్డ్ కప్ 2026 సూపర్-8లో భాగంగా ఆదివారం భారత్‌తో జరిగిన మ్యాచ్‌లో వెస్టిండీస్ ఓటమి పాలైంది. దీంతో టీమిండియా సెమీస్‌కు చేరగా విండీస్ జట్టు ఇంటిబాట పట్టింది. అయితే ఈ మ్యాచ్‌లో వెస్టిండీస్ ఓడినా ఆ జట్టు తరపున అత్యుత్తమ బ్యాటర్‌గా నిలుస్తున్న షిమ్రోన్ హెట్‌మయెర్ ఓ ఘనత సాధించాడు. పాకిస్థాన్ ఓపెనర్ సాహిబ్జాదా ఫర్హాన్ రికార్డును అధిగమించాడు. మరి.. ఆ వివరాలు ఏమిటో ఇప్పుడు చూద్దాంనిన్న(ఆదివారం) ఈడెన్ గార్డెన్స్‌లో భారత్(ఐవజీఎ ఎనిటతిజీ)తో జరిగిన మ్యాచ్‌లో హెట్‌మయెర్ 12 బంతుల్లో 27 పరుగులు చేశాడు. ఇందులో ఒక ఫోర్, రెండు సిక్స్‌లు ఉన్నాయి. ఈ క్రమంలోనే హిట్‌మయెర్ ఒకే ఎడిషన్‌లో అత్యధిక సిక్స్‌లు కొట్టిన ఆటగాడిగా కొత్త రికార్డు నెలకొల్పాడు. వరుణ్ చక్రవర్తి బౌలింగ్‌లో భారీ సిక్స్ కొట్టి ఫర్హాన్(18)ను దాటేశాడు. ప్రస్తుతం హిట్‌మయెర్ ఖాతాలో 19 సిక్స్‌లు ఉన్నాయి. అంతకుముందు ఇదే ఎడిషన్(2026)లోనే సాహిబ్జాదా ఫర్హాన్ 18 సిక్స్‌లతో అగ్రస్థానంలో ఉన్నాడు. ఈ ఎడిషన్‌కు ముందు వరకు అత్యధిక సిక్స్‌లు రికార్డు మరో విండీస్ ప్లేయర్ నికోలస్ పూరన్ పేరిట ఉండేది. అతను టీ20 ప్రపంచ కప్2024లో 17 సిక్స్‌లు కొట్టాడు.కాగా, ఈ టోర్నమెంట్‌లో అత్యధిక పరుగులు చేసిన ఆటగాళ్ల జాబితాలో ఫర్హాన్ తొలి స్థానంలో ఉన్నాడు. అతడి ఖాతాలో 18 సిక్సర్లు, 37 ఫోర్లు, రెండు సెంచరీలు ఉన్నాయి. అలానే హెట్‌మయెర్ 248 పరుగులతో నాలుగవ స్థానంలో ఉన్నాడు. అతడు ఏడు ఇన్నింగ్స్‌లలో 41.33 సగటు, 86.46 స్ట్రైక్ రేట్‌తో ఉన్నాడు. మొత్తంగా హెట్‌మయెర్ పవర్ హిట్టింగ్ వెస్టిండీస్ విజయాలకు కీలక పాత్ర పోషించింది. అత్యధిక సిక్స్‌ల రికార్డుతో హెట్‌మయెర్ టీ20 ప్రపంచ కప్ చరిత్రలో మరో మైలురాయిని అందుకున్నాడు.

## పాక్ ప్లేయర్ల చెత్త పెర్ఫార్మెన్స్.. ఒక్కో క్రికెటర్‌పై 17 లక్షల జరిమానా

ఇస్లామాబాద్: పాకిస్థాన్ క్రికెట్ బోర్డు కఠిన చర్య తీసుకున్నది. తాజాగా జరుగుతున్న టీ20 వరల్డ్‌కప్‌లో పాకిస్థాన్ జట్టు సూపర్ 8 స్టేజ్‌లోనే వైదొలిగిన విషయం తెలిసిందే. సెమీస్‌కు చేరకపోవడం పట్ల ఆ దేశ క్రికెట్ బోర్డు ఆగ్రహంగా ఉన్నది. ఈ నేపథ్యంలో ఆ దేశ క్రికెట్ బోర్డు తమ ఆటగాళ్లకు జరిమానా విధించింది. భారీగా ఫైన్ వేసింది. కీలక ప్లేయర్లపై ఒక్కొక్కరికి సుమారు 5 మిలియన్ల పాకిస్థాన్ రూపాయల జరిమానా విధించింది. అంటే ఒక్కో ప్లేయర్ సుమారు 17 లక్షలు ఫైన్ కట్టాల్సి ఉంటుంది.టోర్నీలో ఏమాత్రం పర్ఫార్మెన్స్ చేయని క్రికెటర్లకు ఈశిక్ష పడినట్లు తెలుస్తోంది. మాజీ కెప్టెన్ బాబర్ ఆజమ్, పేస్ బౌలర్ షహీన్ అఫ్రీది, ఆల్‌రౌండర్ షాదాబ్ ఖాన్‌పైన కూడా పాకిస్థాన్ క్రికెట్ బోర్డు జరిమానా విధించింది. తొలి రౌండ్‌లో ఇండియాతో జరిగిన మ్యాచ్‌లో సరైన ఆటతీరును ప్రదర్శించని క్రికెటర్లకు ఈ జరిమానా వేసినట్లు తెలుస్తోంది. చెత్త పర్ఫార్మెన్స్‌ను ఏమాత్రం సహించేది లేదని పీసీబీ వెల్లడించింది. భవిష్యత్తులో మెరుగైన ఆటను ప్రదర్శించిన క్రికెటర్లకు మాత్రమే ప్రోత్సాహకాలు ఉంటాయని పీసీబీ చెప్పింది.





# సినిమా



## టాక్సిక్ కోసం యష్ క్రేజీ మేకోవర్..



పాన్ ఇండియా స్టార్, అందులోనూ రాకింగ్ స్టార్ యష్ అనగానే.. ఆ పొడవాటి జుట్టు, గుబురు గడ్డం, ఊరమాస్ లుక్ టక్కున కళ్లముందు మెదులుతాయి. కేజీఎఫ్ సిరీస్ నుంచి దాదాపు ఎన్నో ఏళ్లుగా అదే లుక్ మైంటైన్ చేసిన యష్.. ఎట్టకేలకు ఆ ఐకానిక్ స్టైల్‌కి ఎండ్ కార్డ్ వేశాడు. గీతూ మోహన్‌దాస్ డైరెక్షన్‌లో వస్తున్న తన అప్‌కమింగ్ మూవీ 'టాక్సిక్: ఎ ఫెయిరీటేల్ ఫర్ గ్రోన్-అప్స్' కోసం పూర్తిగా మేకోవర్ అయ్యాడు. జుట్టు, గడ్డం ట్రిమ్ చేయించుకుంటూ న్యూ లుక్‌లోకి మారుతున్న ఓ మేకింగ్ వీడియోను తాజాగా రిలీజ్ చేయగా.. ఇప్పుడది సోషల్ మీడియాను షేక్ చేస్తోంది. అందులో తన భార్య రాధికా పండిట్ యష్ గడ్డాన్ని పట్టుకుని.. "ఫైనల్లీ.. ఈ గడ్డానికి, జుట్టుకి విముక్తి దొరికింది" అంటూ ఎమోషనల్ అవ్వడం ఫ్యాన్స్‌ను విపరీతంగా ఆకట్టుకుంటోంది. యష్ క్లీన్ షేవ్ లుక్ బయటకు రావడంతో.. ఈ సినిమాలో అతడు డబుల్ రోల్ చేస్తున్నాడనే ప్రచారానికి ఆజ్యం పోసినట్లైంది. రీసెంట్‌గా ఫిబ్రవరి 21న విడుదలైన పోస్టర్‌లో యష్ 'టికెట్' అనే కుర్రాడి పాత్రలో కనిపించాడు. ఈ మేకోవర్ వీడియో ఆ క్యారెక్టర్ కోసమే. అంతకుముందు జనవరి 8న తన బర్త్‌డే రోజున 'రాయ' అనే మరో లుక్‌ను రిలీజ్ చేశాడు. దీంతో సినిమాలో యష్ రెండు డిఫరెంట్ రోల్స్ ప్లే చేస్తున్నట్లు దాదాపు క్లారిటీ వచ్చేసింది. ఇదంతా ఒకెత్తయితే.. టీజర్‌లో కొన్ని సెకన్ల పాటు కనిపించిన ఓ మిస్టరీ 'జోకర్' క్యారెక్టర్ మరో ఎత్తు. ఆ క్లౌన్ మేకప్‌లో ఉన్నది యష్ మూడో అవతారమా? లేక కథను మలుపుతిప్పే ఏదైనా సింబాలిక్ క్యారెక్టరా? అంటూ ఫ్యాన్స్ బాగా చర్చించుకుంటున్నారు. సినిమా రిలీజ్ అయ్యేలోపు ఈ పజిల్‌ను సాల్వ్ చేసే పనిలో పడ్డారు నెటిజన్లు. ఈ పీరియడ్ గ్యాంగ్‌స్టర్ డ్రామాలో భారీ తారాగణమే ఉంది. రుక్మిణి వసంత్ (మెలిస్సా), నయనతార (గంగ), కియారా అద్వానీ (నాడియా), హుమా ఖురేషీ (ఎలిజబెత్), తారా సుతారియా (రెబెక్కా) లాంటి స్టార్స్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. కేవీఎన్ ప్రొడక్షన్స్, యశ్ హోమ్ బ్యానర్ మాన్‌స్టర్ మైండ్ క్రియేషన్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రాన్ని కన్నడ, ఇంగ్లీష్ భాషల్లో ఒకేసారి షూట్ చేయడం విశేషం. రాజీవ్ రవి సినిమాటోగ్రఫీ అందిస్తుండగా.. రవి బస్రూర్, విశాల్ మిశ్రా, తనిష్క్ బాగ్చీ మ్యూజిక్ ఇస్తున్నారు. ఉజ్వల్ కులకర్ణి ఎడిటర్‌గా పనిచేస్తున్నాడు. ముఖ్యంగా హాలీవుడ్ స్టంట్ మాస్టర్ జేజే పెర్రీ యాక్షన్ సీక్వెన్స్ డిజైన్ చేయడం సినిమాపై క్యూరియాసిటీని పెంచుతోంది.

## పర్సనల్ లైఫ్‌లోనూ కియూరా సక్సెస్



సినిమా ఇండస్ట్రీలో కొంతమంది హీరోయిన్లు సక్సెస్ ట్రాక్ కంటిన్యూ చేస్తూ పర్సనల్ లైఫ్‌ను కూడా ఎంతో ఎంజాయ్ చేస్తుంటారు. అలా ప్రొఫెషనల్, పర్సనల్ కెరీర్‌లో ఏ లోటూ లేకుండా ఆడియన్స్‌ని ఎంటర్‌టైన్ చేస్తున్న హీరోయిన్ కియారా అద్వానీ). అందంతో పాటు యాక్టింగ్ టాలెంట్‌తో ప్రేక్షకులకు అట్రాక్ట్ చేసే ఈ నటి ప్రస్తుతం బాలీవుడ్ బిజీ భామల్లో ఒకరిగా మారిపోయింది. హిందీతో పాటు తెలుగులోనూ సినిమాలు చేస్తున్న కియారా.. ఒక పక్క సినిమాలు, యాడ్స్ చేస్తూనే మరోవైపు లగ్జరీ లైఫ్ ఎంజాయ్ చేస్తోంది. రామ్‌చరణ్ హీరోగా నటించిన 'వినయ విధేయ రామ', గేమ్ ఛేంజర్ సినిమాలతో పాటు మహేశ్ బాబుతో 'భరత్ అనే నేను'లో నటించి తెలుగు ఆడియన్స్‌ని కియారా అద్వానీ దగ్గరైంది. అందంతో పాటు యాక్టింగ్ టాలెంట్ ఆమె సొంతం. 1992, జులై 31న ముంబైలో కియారా జన్మించింది. ఈ బ్యూటీ అసలు పేరు అలియా అద్వానీ. తండ్రి జగదీప్ అద్వానీ బిజినెస్‌మ్యాన్ కాగా, తల్లి జెనీవీవ్ జాఫ్రీ టీచర్. కియారా ముంబైలోని కేథడ్రల్, జాన్ కానన్ స్కూల్‌లో స్కూలింగ్, తర్వాత జై హింద్ కాలేజీలో మాస్ కమ్యూనికేషన్ డిగ్రీ కంప్లీట్ చేసింది. అయితే ఆమె బంధువులు సినీ ఇండస్ట్రీలో ఉండటంతో చిన్నప్పటి నుంచే బాలీవుడ్ గ్లోరీ, గ్లామర్‌కి అట్రాక్ట్ అయ్యింది.కియారా 2014లో 'ఫగ్లీ' మూవీతో ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చింది. ఆ తర్వాత 2016లో వచ్చిన స్పోర్ట్స్ బయోపిక్ 'ఎం.ఎస్ ధోనీ : ది అన్‌టోల్డ్ స్టోరీ'లో ఇంపార్టెంట్ క్యారెక్టర్ చేసి సక్సెస్ ట్రాక్‌లోకి వచ్చింది. లస్ట్ స్టోరీస్‌లో (2018) పోషించిన అన్ సాటిస్‌ఫైడ్ లైఫ్ పార్ట్‌నర్ క్యారెక్టర్‌తో తనలోని టాలెంట్‌ని బయటపెట్టింది. ఇక షాహిద్ కపూర్‌తో కలిసి సందీప్ రెడ్డి వంగా తెరకెక్కించిన 'కబీర్ సింగ్'లో ప్రీతి క్యారెక్టర్ హైలెట్. గుడ్ న్యూజ్, షేర్షా, భూల్ భూలైయా 2, జగ్ జగ్ జీయో, సత్యప్రేమ్ కి కథ వంటి మరెన్నో చిత్రాలు చేసింది. డాన్ 3, టాక్సిక్ మూవీల్లోనూ నటిస్తోంది.కి



యారా కాంటెంపరరీ లైఫ్‌స్టైల్ తన క్యారెక్టర్‌ని రిఫ్లెక్ట్ చేస్తుంది. ఆమె బాలీవుడ్ హీరో సిద్దార్థ్ మల్హోత్రాను లవ్ మ్యారేజ్ చేసుకుంది. షేర్షా సినిమా షూటింగ్ టైమ్‌లో వీరి మధ్య ప్రేమ చిగురించింది. ఇప్పుడు వీరిద్దరికి కుమార్తె పుట్టింది. ప్రస్తుతం కియారా ఫ్యామిలీ బాంద్రాలో నివసిస్తోంది. ఈమె తన పర్సనల్ లైఫ్ అప్‌డేట్స్‌ని సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తుంటుంది.

## హుక్ స్టెప్ ను కాపీ చేశారా?

నేచురల్ స్టార్ నాని హీరోగా నటిస్తున్న లేటెస్ట్ మూవీ ప్యారడైజ్. ఈ సినిమా కోసం అభిమానులు ఈగర్ గా ఎదురుచూస్తున్నారు. దసరా సినిమాతో బ్లాక్ బస్టర్ హిట్ అందుకున్న డైరెక్టర్ శ్రీకాంత్ ఓదెల దర్శకత్వం వహిస్తున్నారు. కొన్ని నెలలుగా ఈ సినిమా షూటింగ్ వేగంగా జరుగుతుంది. ఇందులో నాని సరికొత్త పాత్రలో కనిపించనున్నారు. దీంతో ఇప్పటికే ఈ ప్రాజెక్ట్ పై భారీ బజ్ నెలకొంది. నాని ఈ సినిమాలో డిఫరెంట్ లుక్ తో పాటు యాక్షన్ మోడ్ లో కనిపించనున్నాడు. ఈ సినిమా నుంచి విడుదలైన పోస్టర్స్, సాంగ్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. తాజాగా ప్యారడైజ్ సినిమా నుంచి ఆయా షేర్ అనే సాంగ్ ను విడుదల చేశారు. అనిరుధ్ ఈ సినిమాకు సంగీతం అందించారు. నాని పుట్టిన రోజు సందర్భంగా ఈ సాంగ్ ని విడుదల చేశారు. విడుదలైన కొన్ని గంటల్లోనే ఈ సాంగ్ సోషల్ మీడియాలో దుమ్మురేపింది. ఎక్కడ






చూసిన ఈ సాంగే వినిపిస్తుంది. అలాగే ఈ సాంగ్ లోని హుక్ స్టెప్ అందరి దృష్టిని ఆకర్షిస్తుంది. నాని ఈ సాంగ్ లో డాన్స్ అదరగొట్టాడు. ముఖ్యంగా హుక్ స్టెప్ అందరిని విశేషంగా ఆకట్టుకుంది. అయితే ఈ సాంగ్ హుక్ స్టెప్ ను కాపీ చేశారంటూ సోషల్ మీడియాలో కొన్ని మీమ్స్ వైరల్ అవుతున్నాయి. తాజాగా ఓ యూట్యూబర్ మాత్రం ఇందులో నాని వేసిన హుక్ స్టెప్ నాదే అని, కాపీ కొట్టేశారని అంటున్నాడు. బాబా జాక్సన్ పేరుతో ఉన్న ఓ ఇన్ఫ్లుయెన్సర్ సోషల్ మీడియాలో డాన్స్ వీడియోలతో పాపులర్ అయ్యాడు. డిఫరెంట్ డాన్స్ మూవీస్ తో మంచి ఫాలోయింగ్ సొంతం చేసుకున్నాడు. గతంలో ఓ ఫారెనర్ తో కలిసి ఈ డాన్స్ు స్టెప్ వేశాడు. అదే స్టెప్ ను ఇప్పుడు నాని ప్యారడైజ్ సినిమాలో కాపీ చేశారని అంటున్నారు. కొంతమంది నెటిజన్స్ ఆ రెండు వీడియోలను పక్కపక్కన పెట్టి ఒరిజినల్, కాపీ అంటూ పోస్ట్ లు పెడుతున్నారు.



## అందం, అభినయంతో మెస్మరైజ్ చేసింది

రీసెంట్ డేస్ లో కొంతమంది హీరోయిన్స్ ఓవర్ నైట్ లో స్టార్ డమ్ సొంతం చేసుకుంటున్నారు. ఒకే ఒక్క సినిమాతో పాపులర్ అవుతున్నారు. ఇప్పటికే మన దగ్గర యంగ్ బ్యూటీస్ చాలా మంది. ఒకొక్క సినిమాకు ఒకొక్క హీరోయిన్ పరిచయం అవుతుంది. అయితే ఓ ముద్దుగుమ్మ మాత్రం ఇండస్ట్రీలో నాయా రికార్డ్ క్రియేట్ చేసింది. కేవలం 22ఏళ్ల ఆ ముద్దుగుమ్మ ఇండస్ట్రీని షేక్ చేసింది. ఆమె అందానికి, నటనకు ప్రేక్షకులు ఫిదా అయ్యారు. ఆమె తొలి సినిమానే వందలకోట్ల కలెక్షన్స్ రాబట్టింది. స్టార్ హీరోలు కూడా ఆమె నటనకు, అందానికి ఫ్లాట్ అయ్యారు. ఇంతకూ ఆమె ఎవరో తెలుసా.? ఇటీవలే బాక్సాఫీస్ వద్ద ఓ సినిమా సంచలనం సృష్టిస్తుంది. ఆ సినిమాతో 22 ఏళ్ల హీరోయిన్ రికార్డ్స్ తిరగరాస్తుంది. ప్రస్తుతం బాలీవుడ్ ఇండస్ట్రీలో మారుమోగుతున్న పేరు అనీత్ పద్ద. వయసు 22 సంవత్సరాలు. పంజాబ్ లోని అమృత్ సర్ లో జన్మించిన ఈ వయ్యారి.. మోహిత్ సూరి దర్శకత్వం వహించిన సయ్యారా సినిమాతో కథానాయికగా సినీరంగంలోకి అడుగుపెట్టింది. ఎలాంటి అంచనాలు లేకుండా విడుదలైన ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద సంచలన విజయం సాధించింది. జూలై 18న విడుదలైన ఈ సినిమా రూ. 570 కోట్లకు పైగా వసూలు చేసింది. ఈ సినిమాతో ఓవర్ నైట్ స్టార్ అయిపోయింది అనీత్ పద్ద.



అందం, అభినయంతో మెస్మరైజ్ చేసింది. ఈ సినిమా చూసిన ప్రతి ఒక్కరు ఈ అమ్మడు గురించి తెలుసుకోవడానికి ట్రై చేశారు. అనీత్ పద్ద.. ఢిల్లీ విశ్వవిద్యాలయంలో గ్రాడ్యుయేషన్ చేస్తుందట. నటనపై ఆసక్తితో మోడలింగ్ రంగంలోకి అడుగుపెట్టింది అనీత్ పద్ద. ఇప్పటికే పలు యాడ్స్ చేసింది. ఇక సయ్యారా సినిమాతో కథానాయికగా వెండితెరకు పరిచయమైంది. ఫస్ట్ మూవీతోనే ఊహించని విజయాన్ని ఖాతాలో వేసుకున్న ఈ సుందరి.. ఇప్పుడు అందరి దృష్టిని ఆకర్షిస్తుంది. సయ్యారా సినిమాపై చాలా మంది సెలబ్రెటీలు, స్టార్ హీరోలు కూడా ప్రశంసలు కురిపించారు. హీరోహీరోయిన్స్ పై పొగడ్తలు కురిపించారు.



Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal, RNI No. APTEL/2012/46940,** e-mail: **sreechakratelugu@gmail.com.**